www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 4 జనవరి 2023





పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జరిగిన సిఐటియు 16వ రాష్ట్ర మహాసభల సందర్భంగా గ్రూపు చర్చల్లో పాల్గొన్న జిల్లా ప్రతినిధులు

అంబులెన్స్ సేవలను విస్తృతపర్చాలి : గిరీష



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి - రాయచోటి

అత్యవసర, ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్నవారికి 24 గంటలు ఉచిత అంబులెన్స్ సేవలందించాలని, ఫోన్ చేసిన వెంటనే పది నిమిషాల్లోగా వాహనం చేరుకోవాలని సంబంధిత వైద్యాధికారులను కలెక్టర్ గిరీష ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి 108, 104 అంబులెన్స్ సేవలు, వాహనాల పనితీరు తదితర అంశాలపై సంబంధిత వైద్య అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా 108 అంబులెన్స్‌ల పనితీరు, జిల్లాలో ఉన్న మొత్తం వాహనాలు ఎన్ని, వినియోగంలో ఎన్ని ఉన్నాయి, ఫోన్ చేస్తే గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎన్ని నిమిషాల్లో చేరుకోవాలి, 104, 102 వాహనాల పనితీరు, ప్రస్తుతం అందిస్తున్న వైద్య సేవలు తదితరాలపై వైద్య అధికారులతో కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 108 అంబులెన్స్ వాహనాలు 32 ఉన్నాయని, అలాగే 104 వాహనాలు 30, 102 తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ 14 ఉన్నాయని అధికారులు కలెక్టరుకు వివరించారు. 108 వాహనాలలో 6 వాహనాలు మరమ్మతులు వల్ల ఆఫ్ రోడ్‌లో ఉన్నాయని వివరించారు. జిల్లాలోని అన్ని వాహనాల సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆఫ్ రోడ్డులో ఉన్న ఆరు 108 అంబులెన్స్ వాహనాలను కూడా అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. 24 గంటలు ఉచిత అంబులెన్స్ సేవలు అందించాలని పేర్కొన్నారు. 108 అంబులెన్స్, 104, 102 తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ నిర్వహణ, వైద్య సేవలు మరింత మెరుగుపరచాలన్నారు. నిర్ణీత సమయంలోగా చేరుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. 108 సేవలపై రోజూ పర్యవేక్షణ చేసి మెరుగ్గా మంచి సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఒను కలెక్టర్ ఆదేశించారు. 108 అంబులెన్స్‌లను పిహెచ్‌సిలో ఉన్న డాక్టర్లు మానిటరింగ్ చేసేలా పర్యవేక్షణ చేయాలన్నారు. అంబులెన్స్‌ల రోజువారీ టూర్ నివేదిక తనకు పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. సమీక్షలో డిఎంహెచ్ఒ డాక్టర్ కొండయ్య, డిసిహెచ్ ఎస్ డాక్టర్ చంద్రశేఖర్, కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

జిఒను తక్షణమే ఉపసంహరించుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

రాష్ట్రంలో రోడ్‌షోలు, ర్యాలీలు నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జిఒను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికే జిఒను తీసకొచ్చిందన్నారు. పోలీసులకు సర్వాధికారాలు కట్టబెట్టడం ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదమన్నారు. పోరాడి సాధించుకున్న పౌరహక్కుల్ని ఏ పేరుతో అణచివేసినా సిపిఎం వ్యతిరేకిస్తుందని అన్నారు. కందుకూరు, గుంటూరు ఘటనలను ఆసరా చేసుకొని రాష్ట్ర, మున్సిపల్, పంచాయతీ రోడ్‌లలో సభలు, ర్యాలీలు, రోడ్‌షోలు నిషేధించడం అప్రజాస్వామికం అన్నారు. రోడ్లపైన ర్యాలీలు, సభలు జరిపితే ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయనుకుంటే దుర్మార్గమన్నారు. ప్రభుత్వం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రజాస్వామ్య, పౌరహక్కులను కాలరాయడానికి ఇలాంటి జిఒను తీసుకువచ్చిందని తెలిపారు. ఇప్పటికే కార్మికులు, రైతులు, ప్రజలు తమ కోర్కెలు, హక్కులకోసం ఆందోళనలు చేయకుండా ప్రభుత్వం, పోలీసు 30 యాక్టు పేరుతో అణచివేయడం దారుణమని వాపోయారు. ప్రదర్శనలకు అనుమతినివ్వాలని డిమాండ్ చేశారు. ప్రజలు, ప్రతిపక్షాలు, ప్రజాతంత్రవాదుల నోరు నొక్కే ప్రయత్నాలు విరమించుకోవాలని పేర్కొన్నారు.

7020 మందికి కొత్త పింఛన్లు : కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో కొత్తగా 7020 మంది లబ్ధిదారులకు వైఎస్సార్ పింఛన్లు మంజూరు చేశామని కలెక్టర్ గిరీషపేర్కొన్నారు. మంగళవారం రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ పింఛను కానుక కింద 62 లక్షల మంది లబ్ధిదారులకు రూ.1,786.41 కోట్లు నేరుగా నగదు పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో లైవ్ కార్యక్రమాన్ని కలెక్టర్ గిరీష, డిఆర్ఒ సత్యనారాయణ, డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ గిరీష మాట్లాడుతూ జిల్లాలో వైఎస్సార్ పింఛను కానుక కింద 7020 మంది లబ్ధిదారులకు కొత్త పింఛన్లు మంజూరు చేశామని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం పింఛనుదారులు 2,18,101 మందికి గాను రూ.6.51 కోట్లు ఇచ్చామన్నారు. సామాజిక భద్రత పింఛనుదారులకు ముఖ్యమంత్రి నూతన సంవత్సర కానుకగా పింఛను పెంపుదల చేశారని తెలిపారు. ఇప్పటి వరకూ రూ.2,500 తీసుకుంటున్న పింఛను ఈ నెల నుంచి రూ.2,750 అందిస్తామన్నారు. అనంతరం కలెక్టర్ లబ్ధిదారులకు పింఛను మంజూరు పత్రాలు అందజేశారు.



మహిళకు పింఛను పత్రాలు అందజేస్తున్న కలెక్టర్ గిరీష

అందరూ ఉన్నా అనాథగా వృద్ధురాలు

- రోడ్డుపై వదిలేసిన కుమారులు
- కౌన్సెలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించిన అధికారులు



వృద్ధురాలితో మాట్లాడుతున్న పోలీసులు, అధికారులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

పట్టణ పరిధిలోని బట్టువీధిలో అందరూ ఉన్నా అనాథగా ఉన్న ఓ వృద్ధురాలిని అధికారులు చేరదీసి ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించారు. వివరాలు... సోమవారం రాత్రి వృద్ధురాలు తీవ్రచలితో వణుకుతూ ఉంటే వాలంటీరు నీలిమ మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునకు సమాచారం ఇచ్చారు. ఆయన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని వృద్ధిరాలి వివరాలపై ఆరా తీశారు. ఆమెకు కుమారులు ఉన్నా అనాథలా ఓ అద్దె గదిలో ఉంటూ ప్రభుత్వం ఇచ్చే పింఛనుతో కాలం గడుపుతూ ఉండేది. వయోభారం కారణంగా మలమూత్రాలు అక్కడే చేస్తుండంతో యజమానులు ఆమెను గది ఖాళీ చేయించారు. దీంతో బుట్టవీధిలోని రోడ్డుపైనే చలికి వణుకుతూ, ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ నానా తంటాలు పడుతోంది. ఆమె ఇద్దరు కుమారుల్లో ఒకరు ఫించాలో, మరొకరు ఎజి గార్డెన్ చెర్లోపల్లెలో ఉన్నారు. వారిని ఫోన్‌లో సంప్రదించగా స్పందించలేదు. మంగళవారం ఉదయం ఇద్దరిని పిలిపించి సిఐ సుధాకర్‌రెడ్డికి సమాచారం ఇచ్చారు అధికారులు. ఎస్ఐ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఎఎస్ఐలు కోడళ్లు, కుమారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. కని, పెంచి పెద్ద చేసిన తల్లిని రోడ్డుపై వదలడం సరికాదని, ఈ సంఘటన పునరావృతమైతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని కుటుంబ సభ్యులను హెచ్చరించారు. వృద్ధురాలిని కుటుంబ సభ్యులకు చొరవ చూపిన మున్సిపల్ ఇన్‌స్పెక్టర్‌ను పలువురు స్థానికులు అభినందనలు తెలియజేశారు.



మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ప్రజలు, నాయకులు

దారి సమస్య పరిష్కరించాలని నిరసన

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మండలంలోని విజయనగ్ కాలనీ చిక్కులగుట్టలో దారి సమస్య పరిష్కరించాలని మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక మునిసిపల్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం కమిషనర్ ప్రమీల, వర్క్స్ బోర్డ్ చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి డి.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అన్ని కులాలు వారు గత 50 ఏళ్ల నుండి కలిసిమెలసి జీవిస్తున్నారని, కాలనీ నుండి రోజువారి కూలీలకు పోవాలన్న, తాగునీరు తీసుకొనిరావాలన్న, పిల్లలు స్కూలుకు వెళ్లాలన్నవారికి ఒకే ఒక మార్గం నామకట్ట దారని పేర్కొన్నారు. వీరి పూర్వికులు రాకా పోకాలు ప్రస్తుతం సమాజ్ కట్ట నిర్మించక ముందు నుండి ఈ మార్గం గూండా రాకపోకలు జరుగుతున్నవన్నారు. గత పదిరోజులుగా సమాజ్ కట్టలో మద్రాసు స్కూలు వున్నదని, సమాజ్ రిపేరిలో వున్నదని కొన్ని రోజులు తరువాత యాథప్రకారం మీకు అన్ని సౌకర్యాలు కల్పింస్తామని కొంత మంది నమాజ్ కట్ట పెద్దమనుషులు తెలియచేసారన్నారు. 10 రోజులు కావస్తున్నా రోడ్డు మార్గంలో సమాజ్ కట్ట ఇరువైపులా గేటుకి బిగాలు వేసారని, రోజువారి దినచర్య కార్యకలపాలు అన్ని చాలా ఇబందిగా ఉన్నాయన్నారు. కాలనీ సమస్యను పరిష్కారించి శ్వతంగా సమాజ్ కట్ట గుండా రోడ్డు మార్గం కల్పించి 10 అడుగుల రోడ్డు మార్గం శాశ్వతంగా కల్పించాలని తెలియజేశారు. కార్యక్రమంలో కాలనీ వాసులు రమేష్, జయపాల్, శశికళ, రాధ, ఆదినారాయణ పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో విజయం టిడిపిదే : ఆర్ఆర్

ప్రజాశక్తి - రాయచోటి

వైసిపి అధినేత వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన రోజు నుంచే రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని, రాబోయే ఎన్నికల్లో విజయం టిడిపిదేనని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో నాయకులు, కార్యకర్తలతో కలసి మన రాష్ట్రానికి ఇదేమిఖర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ ఇచ్చినందుకు జగన్ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారన్నారు. మూడున్నర ఏళ్లుగా ఏం ఘనకార్యం చేశారని గడప గడప కు మన ప్రభుత్వం ద్వారా ప్రజల ముందుకు వెళ్తున్నారని ప్రశ్నించారు. గడపగడపకు కార్యక్రమంలో నాయకులను ప్రజలు వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. తాము ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు వెళుతుంటే 2019 ఎన్నికల్లో తెలియక జగన్ పార్టీకి ఓట్లు వేశామని, ఇప్పుడు ఇదేంఖర్మ అని బాధపడుతున్నామని ప్రజలు అంటున్నారని తెలిపారు. జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రానికి ఒక్క పరిశ్రమను తీసుకురాకపోగా టిడిపిలో తీసుకొచ్చిన పరిశ్రమలను తుగ్లక్ నిర్ణయాలతో వెళ్ళగొడుతున్నారని ఆరోపించారు. 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయం అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజులు ఖాదర్‌బాషా, పట్టణ అధ్యక్షులు బోనమాల ఖాదరవల్లి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ ఎస్.కె.హుస్సేన్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు అతావుల్లా, టిడిపి నాయకులు కొట్టే చలపతి ,అమావాస్య రెడ్డేయ్య, మన్సూర్, అత్తర్ జావిద్, శేషిజాబీర్, సాయి ప్రతాప్, ఇలియాజ్, మహమ్మద్ జాఫర్, షబ్బీర్ అహ్మద్ సయ్యద్ ఫజిల్ ,సాయి, న్యూ ఆంధ్ర ముబారక్ , వతన్ నిస్సార్ ,శివారెడ్డి, రెహ్మాన్, ముబారక్, ఫయాజ్ బాడీ బిల్డర్ అలీ పాల్గొన్నారు.



ఇదేం ఖర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి

'స్మార్ట్ మీటర్ల భారం తగదు'

కడప అర్బన్: ప్రభుత్వం 200 యూనిట్ల విద్యుత్ వినియోగం దాటిన వినియోగదారులందరికీ స్మార్ట్ ప్రిపేయిడ్ మీటర్లు బిగించి, ఆ డబ్బును ప్రజల నుంచి వసూలు చేస్తామన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సిపిఎం నగర కార్యదర్శి ఎ.రామ్మోహన్ డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రాష్ట్రంలో ప్రీపెయిడ్ మీటర్ల అమలును తక్షణమే మానుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న గ్రాంట్ కోసం రాష్ట్రంలో ప్రజానీకం మీద భారాల మోపటం సమంజసం కాదన్నారు. విద్యుత్ పంపిణీ సంస్థలు ఒక వైపు నష్టాల్లో కొనసాగుతూ ప్రజల మీద ఆర్థిక భారం మోపుతూ, మరోవైపు స్మార్ట్ మీటర్ల పేరుతో అదనపు భారం మోపడం ఏరకంగా సమంజసమని ప్రశ్ని ంచారు. నగరంలో 1,20,000 కనెక్షన్లు ఉన్నాయని, వీటిలో కేటగిరి-2 కింద 38వేల కనెక్షన్లు ఉన్నాయన్నారు. మిగిలిన 82,000 కనెక్షన్ల విని యోగ దారులందరికీ స్మార్ట్ మీటర్లు బిగించాలని ప్రయత్నం చేస్తోందని చెప్పారు. స్మార్ట్ మీటర్ల వల్ల అదనపు భారం తప్ప ప్రజానీకానికి ఒరిగేదేమీ లేద న్నారు. సిపిఎం మొదటి నుంచి విద్యుత్ పంపిణీ సంస్థలను ప్రయివేటీకరణ దిశగా మారు స్తున్నారని చెబుతోందన్నారు. ఇప్పటికే ట్రూ అప్ చార్జీల పేరుతో రూ.3000 కోట్లకు పైగా భారం మోపి 36 నెలలుగా వసూలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. గోరుచుట్టు మీద రోకటి పోటులా ఒకవైపు ట్రూ అప్ ఛార్జీలు, మరోవైపు స్మార్ట్ మీటర్ల పేరుతో అదనపు భారాలు వేయ టం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని విమర్శించారు. ప్రతి ఇంటికీ స్మార్ట్ మీటర్ల బిగింపునకు వ్యతిరేకంగా ఈ నెల 7న ఉదయం 10 గంటలకు పాత బస్టాం డ్‌లో ఉన్న పూలే సర్కిల్లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. సమావేశంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రారెడ్డి, నగర కమిటీ సభ్యులు ఓబులేసు, పరుక్ హుస్సేన్, ముహబూబ్ తార పాల్గొన్నారు.

ఐక్య ఉద్యమాలను తీవ్రతరం చేస్తాం

కడప అర్బన్ : ఉపాధ్యాయుల విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని రూట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఇక్బాల్ పేర్కొన్నారు.మంగళవారం సిఎస్ఐ ఉన్నత పాఠశాలలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఫ్యాప్టో జిల్లా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్.ఇక్బాల్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపా ధ్యాయుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా, ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శేఖర్ బాబు, ఎపిటిఎఫ్(257) రాష్ట్ర నాయకులు ఖాదర్ భాష లు మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేసే సాకుతో ప్రభుత్వ విద్యా రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని ఆరోపించారు. ఒకటో తేదీకి వేతనాలు ఇవ్వలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండడం దారుణం అన్నారు. కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నకేశవరెడ్డి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్ పాలెం మహేష్ బాబు, ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామ సుబ్బయ్య, సివి ప్రసాద్, ఎపిటిఎఫ్ 257 జిల్లా అధ్యక్షుడు ఎస్.భాస్కర్ రెడ్డి, రూటా జిల్లా అధ్యక్షులు షేక్ మహమ్మద్ ఇర్షాద్, ముజాహిద్ గురవయ్య పాల్గొన్నారు.

ఐసిఐసిఐ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ఐసిఐసిఐ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని మైనర్ ఇరిగేషన్ ఎస్ఇ కృష్ణమూర్తి పేర్కొన్నారు. మంగళవారం ఐసిఐసిఐ ఫౌండేషన్ నిధులతో సంబేపల్లె మండలం నాగిరెడ్డిగారిపల్లెలో చేపట్టిన సుంకరానిచెరువు పునః నిర్మాణ పనులును ఎస్ఇ పరిశీలించి సూచనలు సలహాలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగిరెడ్డిగారి పల్లె రైతుల సంక్షేమం దృష్ట్యా సుంకరాని చెరువు పునః నిర్మాణానికి ఐసిఐసిఐ ఫౌండేషన్ శ్రీకారం చుట్టడం గొప్పవిషయ మన్నారు. నిర్మాణపు పనుల పూర్తితో నీరు చేరితే భూగర్భ జలాలు పెరిగి రైతుల పంటల సాగుకు ఎంతో అనుకూలంగా ఉంటుందన్నారు. రైతులకు వరంలా ఐసిఐసి ఫౌండేషన్ ఉపయోగ పడుతోందన్నారు. కార్యక్ర మంలో జెఇగో వర్ధన్, ఐసిఐసిఐ ఫౌండేషన్ అభివృద్ధి అధికారి రాజేశ్వరి పాల్గొన్నారు.

వైద్యుల నిర్లక్ష్యంతో గర్భిణి మృతి

ప్రజాశక్తి - కడప అర్బన్

వైద్యుల నిర్లక్ష్యం కారణంగా నిండు గర్భిణి మృతి చెందిన సంఘటన మంగళవారం కడప నగరంలో చోటు చేసుకుంది. వివరాలు.. అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణానికి చెందిన ఆరిఫా (20) అనే గర్భిణిని వైద్య పరీక్షల నిమిత్తం ఆమె తల్లి కౌసర్, సోదరుడు ఖాజా నగరంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. కాన్పు ఈనెల 7న అవుతుందని వైద్యులు చెప్పి అంతలోనే సీరియస్‌గా ఉందని మత్తు రెండు డోసులు అధికంగా ఇచ్చారని మృతురాలి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఆపరేషన్ చేసి మగబిడ్డను బయటకు తీశారని తెలిపారు. మత్తు ఎక్కక ముందే ఆపరేషన్ చేయడంతో అరిఫా మృతిచెందిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆపరేషన్ సమయంలో ఫిట్స్ వచ్చాయని చెప్పి మరో ఆసపత్రికి తరలించారని, అక్కడ మంగళవారం తెల్లవారుజామున మృతిచెందిందని వైద్యులు చెప్పారని వాపోయారు. వాస్తవానికి వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తమ బిడ్డ చనిపోయిందని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. ఈనేపథ్యంలో వారు ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. పోలీసులు సంఘటనా స్థలానికిచేరుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఆస్పత్రి ఎదుట ఆందోళన చేస్తున్న మృతురాలి బంధువులు



పంట నమోదును పరిశీలిస్తున్న జెడి ఉమామహేశ్వరమ్మ

పంట నమోదు తప్పనిసరి : జెడి

ప్రజాశక్తి-రామాపురం

రైతులు సాగు చేసిన పంటను తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని అన్నమయ్య జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ అన్నారు మండలంలోని చిట్లూరు, రాచపల్లి, మరియు హసనాపురం గ్రామాల్లో పంట నమోదును ఆమె మంగళవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. రైతు భరోసా కేంద్రంలోని సిబ్బంది క్షేత్ర స్థాయిలో పంట నమోదు ఏవిధంగా చేస్తున్నారో పరిశీలించారు. రైతులకు రైతు భరోసా కేంద్ర సిబ్బంది అందు బాటు ఉండాలని తెలిపారు. పంట వేసిన ప్రతి రైతూ విధిగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ క్రాఫ్ట్ వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వై. నాగమణి, రైతు భరోసా కేంద్ర సిబ్బంది చంద్రకళ, అప్సర్ వెంకటరమణ, రైతులు పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

2023-24 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆకేపాడు జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ ఎం.గీత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు 75 శాతం రిజర్వేషన్ ఉంటుందన్నారు. ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్ష రాయడానికి అర్హులన్నారు. పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ జనవరి 31 అని, ఏప్రిల్ 29 చివరి తేదీ అని తెలిపారు. కడప జిల్లా విభజన కాకముందు జిల్లా పరిధిలోని విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన విద్యార్థులు www.navodaya.gov.in ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. మరిన్ని వివరాలకు వైస్ ప్రిన్సిపల్ గౌసియా బేగం 99494 72753, ఒఎస్ హేమంత్ కుమార్ 9441882862, మల్లేశ్వర్‌రెడ్డి 99596 98311, చాంద్‌బాషా 9985738899లను సంప్రదించాలని పేర్కొన్నారు.

రాజేష్‌పై దాడి అప్రజాస్వామికం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ప్రజాపక్షం వహిస్తూ గళం వినిపిస్తున్న మహాసేన రాజేష్‌పై రాజమహేంద్రవరంలో వైసిపి మూకలు ఆదివారం దాడి చేసి గాయపరచడం అప్రజాస్వామికమని జనసేన నాయకులు అన్నారు. మంగళవారం రాజంపేట జనసేన కార్యాలయంలో నాయకులు మాట్లాడుతూ ప్రజాసమస్యల పైన స్పందిస్తూ పాలనా వ్యవస్థలోని లోపాలను ప్రశ్నించే రాజేష్ లాంటి వ్యక్తి పైన దాడి అప్రజాస్వామికం, అనైతికమని తెలిపారు. సమావేశంలో జనసేన కడప జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు కత్తి సుబ్బరాయుడు, భాస్కర్ పంతులు, శంకరయ్య, వెంకటయ్య, ఆచారి, శ్రీనివాసులు, మహిళ జెడ్డా శిరీష పాల్గొన్నారు.

మైనార్టీ నాయకుడిని పరామర్శించిన సుగవాసి

ప్రజాశక్తి - రాయచోటి

పట్టణం పరిధిలోని కొత్తపల్లెలో నివాసముంటున్న మైనార్టీ నాయకులు బ్యాటరీ ఖాదిర్‌ను మాజీ టిటిడి పాలక మండలి సభ్యులు, రాయచోటి టిడిపి నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు మంగళవారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలు కోవాలని ఆకాక్షించారు. ఆయన వెంట మయాన ఇర్షాద్ ఖాన్, ఖలీల్, ఖాదర్‌బాష, ఫిరోజ్, మస్తాన్, రామాంజనేయులు, రవి, వాసు పాల్గొన్నారు



మైనార్టీ నాయకుడు ఖాదిర్‌ను పరామర్శిస్తున్న ప్రసాద్‌బాబు

'విద్యా రంగంలో డిజిటల్ విప్లవానికి నాంది'

ప్రజాశక్తి-పీలేరు

ప్రభుత్వం విద్యా రంగంలో డిజిటల్ విప్లవానికి నాంది పలికిందని పీలేరు మాజీ ఎమ్మెల్యే జివి.శ్రీనాథరెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నటరాజ అధ్యక్షతన 116 మంది 8వ తరగతి విద్యార్థులకు, 16 మంది ఉపాధ్యాయులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గది వెలుపల కూడా ట్యాబ్‌ల ద్వారా అభ్యసన చేసుకునెలా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతిలో ప్రవేశం పొందిన ప్రతి విద్యార్థికీ ప్రతి సంవత్సరం మారిన కంటెంట్‌తో కూడిన ఉచిత ట్యాబ్‌లు పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఇవి ఆఫ్‌లైన్‌లో కూడా పనిచేస్తాయని తెలియజేశారు. దేశంలోనే ప్రప్రథమంగా ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే ఇలా పేద విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేయడం జరుగుతోందన్నారు. జగనన్న చేసే సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకూ స్ఫూర్తినిస్తున్నాయన్నారు. పాఠశాల చైర్మన్ సుబ్బరామిరెడ్డి, పీలేరు, కలికిరి మండలాల విద్యాశాఖాధికారులు ఎం.బాలాజీ నాయక్, రంగనాథరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు హరితా వెంకటరమణ, ఎన్.వెంకటాచలపతి, పెద్దోడు, అల్లాబక్షు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నటరాజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్:** విద్యా ప్రగతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎంపిటిసి బాబు పేర్కొన్నారు. మంగళవారం పెద్దకారంపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తూ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చారని పేర్కొన్నారు. నాడు-నేడు ద్వారా పాఠశాలలకు మహర్దశ కల్పించిన ఘనత ఆయనదేనని తెలిపారు. విద్యార్థులు అన్ని విధాల ముందుకెళ్లాలని ఉద్దేశంతో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్నారన్నారు. సిఎం ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో పెద్దకారంపల్లి వార్డు సభ్యులు మన్సూరు భాస్కర్‌రెడ్డి, వెంకటరాజు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



పీలేరు :విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీనాథ్‌రెడ్డి


క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న రమేష్ కుమార్ రెడ్డి

క్రీడలతో మానసిక ఉల్లాసం

ప్రజాశక్తి-రామాపురం

క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యవంతులుగా చేస్తాయని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని బండపల్లి పంచాయతీ పరిధిలోని శివ నర్సింగ్ కళాశాల అధినేత మన్నూరు భాస్కర్ ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ ను మంగళవారం ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం నుంచి 14వ తేదీ వరకు నియోజకవర్గంలోని అన్ని మండలాలు సంబంధించిన 21 టీములు సభ్యులు ఈ క్రికెట్ టోర్నమెంట్ పోటీలలో పాల్గొంటున్నారన్నారు. ఈనెల 14వ తేదీన ఫైనల్ ఉంటుందని ఈ క్రికెట్ టోర్నమెంట్లో విజేతలకు మొదటి బహు మతిగా రూ.30.116లు, రెండవ బహుమతులు రూ.20.116లు అందిస్తారని చెప్పారు. కార్యక్రమంలో మన్నూరునాగార్జున, పసుపులేటిసుధాకర్, వెంక టేశ్వర్లు, నాగబసిరెడ్డి, ఖాదరవల్లి, రామ్మోహన్, శివ, రాజారెడ్డి, తిరుపాల్, ప్రదీప్‌రెడ్డి, సుబహాన్, మన్నూరు జనార్ధన్, చక్రాలరాధ, రవి పాల్గొన్నారు.

నిఘా నీడలో నందలూరు

ప్రజాశక్తి-నందలూరు


సిసి కెమెరా దృశ్యాలను పరిశీలిస్తున్న ఎస్ఐ మైనుద్దీన్

మండలంలోని స్వచంద దాతల సహాయంతో నందలూరు చుట్టూ ప్రక్కల 12 సిసి కెమెరా లను ఏర్పాటు చేసినట్టు ఎస్ఐ మైనుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండలమంతా సిసి కెమెరాల నిఘాలో ఉందని రోడ్డు ప్రమాదాలు, ఘర్షణలు, దొంగతనాలు జరిగినప్పుడు కెమెరాల ద్వారా గుర్తించవచ్చని తెలిపారు. సిసి కెమెరాల దాతలను ఎస్ఐ మైనుద్దీన్ అభినందించారు. కార్య క్రమంలో ఎఎస్ఐ సుబ్బరాయుడు, పోలీసులు పాల్గొన్నారు.

పైపులైన్‌కు మరమ్మతులు

ప్రజాశక్తి - బి.కొత్తకోట

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎంపిపి, జిల్లా ఉపాధ్యక్షులు పాగొండ ఖలీల్‌అహ్మద్ చొరవతో నగర పంచాయతీ ఒకటవ సచివాలయ పరిధిలో దెబ్బతిన్న వాటర్ పైపులైనుకు మరమ్మతులు చేయించారు. మంగళవారం సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మహమ్మద్ జియాఫాజిల్, కన్వీనర్ చాంద్‌బాషాల పర్యవేక్షణలో మరమ్మతులు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచినీటి పైపులైన్ దెబ్బతినడంతో నీటి సరఫరాకు ఇబ్బందిగా ఉండేదన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నీటిపైపులైన్‌ను సరిచేసినట్టు పేర్కొన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

ఘనంగా హజరత్ ఖాదర్ సాహెబ్ ఉరుసు

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని టంగుటూరు గ్రామంలో వెలసిన హజరత్ ఖాదర్ వలీ సాహెబ్ 466 ఉరుసు సందర్భంగా ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి, ఎంపిపి మేడా విజయభాస్కర్ రెడ్డి పాల్గొని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. టంగుటూరు జడ్పి హైస్కూల్లో ప్రాంగణంలో ఏర్పాటుచేసిన బండలాగుడు పోటీలను ప్రారంభించారు. మొదటి బహుమతి గాను రూ.50 వేలు ఎమ్మెల్యే తన సొంత నిధుల నుండి ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, వైసిపి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి నడివీధి సుధాకర్, నాయకులు లక్కిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, మంచామురహరి, పాలగిరి మల్లికార్జున్‌రెడ్డి, షావలి, అన్నం నాగేంద్ర, తాజుద్దీన్, తౌఫిక్, మొహమ్మద్ గౌస్, అహ్మద్‌అలీ, హర్షవర్ధన్ రెడ్డి, టంగు టూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - రామసముద్రం



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఇఒ హేమలత, ఉపాధ్యాయులు

2023 సంవత్సరం యుటిఎఫ్ కేలండర్‌ను ఎంఇఒ హేమలత చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఎంఇఒ మాట్లా డుతూ యుటిఎఫ్ జిల్లా సహాధ్య క్షురాలుగా చాలా సంవత్సరాలుగా ముందుండి యూనియన్‌ను నడిపిస్తూ, ఉపాధ్యాయుల సమస్యలపై పోరా డుతూ ముందుకు తీసుకెళ్ళినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, మండలాధ్యక్షులు దివాకర్, రాష్ట్రనాయకులు రవి ప్రకాష్ రామానుజులు, శాంతకుమార్, మధుబాబు, సురేంద్రనాయక్, రామ్మూర్తి, రమణ, గోపాల్ రాజశేఖర్, రవికుమార్, నారాయణస్వామి, సహదేవరెడ్డి మండల నాయకులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రీసర్వే


ప్రజాశక్తి-కలికిరి

భూ సమస్యల పరిష్కారానికి జగనన్న శాశ్వత భూమిహక్కు పథకం ప్రవేశ పెట్టారని ఆర్‌డిఒ మురళి ప్రజలకు తెలిపారు. మంగళవారం ఆయన మండలంలోని గుట్టపాళ్యం పంచాయతీ కె.ఐర్పేపల్లికి చెందిన రైతు కమలాకర్ భూమి ని కస్యర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్స రాలనుండి పలు రకాల భూసమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వాటి సమస్యల శాశ్వత పరిష్కారంకోసం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జగనన్న శాశ్వత భూమి హక్కు పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. ఈ పథకం ద్వారా రైతుల భూములను రీసర్వే నిర్వహించి ఎలాంటి సమస్యలు లేకుండా రైతులకు శాశ్వతంగా భూమి హక్కు కలిపించే విధంగా సర్టిఫికెట్లు మంజూరు చేస్తామని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తాహశీల్దార్ ఫిరోజ్ ఖాన్,వీఆర్‌ఒ కరుప్ప, సుధాకర్, విశ్వనాథ్, రైతులు బయన్న, రెడ్డప్ప, వాలెంటర్ వేణు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-నందలూరు

నందలూరు ఉర్దూ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యా ర్థులకు విద్యాసామగ్రిని ఉప సర్పంచ్ ఇబ్బు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందు తున్నాయని, విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలని చెప్పారు. గత సంవత్సరం ఉర్దూ ఉన్నత పాఠశాల పదవతరగతి పరీక్షా ఫలితాల్లో మండలం ఫస్ట్ వచ్చిందని, ఈసారి ఫలితాల్లో జిల్లాస్థాయికి చేరాలని కోరారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు అజీజ్ అహ్మద్, నందలూరు ఎంపిటిసి సుభాన్, మాజీ కో-ఆప్షన్ మెంబర్ మన్సూర్ భాష, ప్రధానోపాధ్యాయులు అంజాద్ అలీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేస్తున్న ఉప సర్పంచ్ ఇబ్బు

ఘనంగా సావిత్రి బాయి ఫూలే జయంతి

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

స్త్రీ విద్య కోసం అహర్నిశలు శ్రమించిన తొలి మహిళా ఉపాధ్యా యురాలు సావిత్రిబాయి ఫూలే అని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి నరేష్‌బాబు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి ఫూలే ఆధునిక భారతదేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలని అన్నారు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి, స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని కొనియాడారు. మూఢ నమ్మకాలకు, కుల వివ క్షతకు వ్యతిరేకంగా పోరాడిన మహిళా కార్యకర్త అని అన్నారు. కార్యక్రమంలో మహిళ ఉపాధ్యాయురాలు విద్యార్థులు ఎస్ఎఫ్ఐ నాయకులు నిరంజన్ మధుసూదన్ సాయికుమార్ శివ కుమార్, అనిల్ కుమార్, శ్రీ రోహి, నాగ సునీల్ పాల్గొన్నారు. **రామసముద్రం :** స్థానిక ఈస్ట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు హేమలత ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో ఎంఇఒ హేమలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **బి.కొత్తకోట** : పట్టణంలోని బిసికాలనీలోని ఎంపిపి పాఠశాలలో ఎంఇఒ రెడ్డిశేఖర్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు.విద్యార్థులు,ఉపాధ్యాయులకు మిఠా యిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాజాపీర్, స్కూల్‌టీచర్లు ఉమారాణి, ఆదిలక్ష్మమ్మ, తేజన్య, గోవిం దరెడ్డి బాస్ నాయకులు సచిన్, పలక వెంకటేష్, సిద్దు, నక్కా మహేష్ కుమార్, కోగర వెంకటేష్, రాజు, ఎంఆర్‌సి సిబ్బంది ఉబేదుల్లా పాల్గొన్నారు. **కలకడ** : జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వ హించారు. కలకడ ఆదర్శపాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికలగురుకుల పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను శాలువా, పూలమాలలతో సత్కరిం చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **వాల్మీకిపురం:** స్థానిక తరిగొండ రోడ్డులోని రెసిడెన్షియల్ మైనార్టీ బాలికల పాఠశాలలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక అధ్యక్షులు ప్రభుచరణ్, ప్రిన్సిపల్ ఏఆర్ మంజుల, ఉపాధ్యాయులు నవమల్లిక, వాసంతి, సోఫియా బేగం, కోకిల, సురేఖ, రమీజా, అరుణ కుమారి, ముహినా ఖానమ్, విద్యా ర్థులు పాల్గొన్నారు. **రాయచోటి :** అలీమాబాద్ ఉర్దూ ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయులు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాబిర్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నసి హత్ బేగం, గౌహరిబేగం, చాంద్ బేగం, షబానా, గౌసియా, ఫరీదా ,జగ దీష్, జయన్నా నాయక్, చాంద్ భాషా, అబ్దుల్ రహీం ఖాన్, మోమిన్ రహం తుల్లా, షబ్బీర్ అహ్మద్, నబీ ఖాన్, చిట్టిబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.


సావిత్రి బాయి ఫూలే చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న విద్యార్థులు

మదనపల్లె : స్థానిక ఐసిడిఎస్ ఆఫీసులో సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఒ సుజాత, సూపర్వైజర్లు సుగుణమ్మ, భాగ్యమ్మ, అమర, జ్యోతి, అంగన్వాడీ సిఐటియు నాయకురాలు గంగాదేవి, మధురవాణి, రాజేశ్వరి,భాగ్యమ్మ పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** స్థానికి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రేఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాజ్ కుమార్, జమ్రుద్ బేగం, సుజాత ,శ్రీకలవిజయ, శివశంకర్ రెడ్డి ,నిత్య పూజయ్య, సుధాకర్ , శ్రీనివాసులు ,ఆసిఫా బేగం, సుమియా, ప్రసాదు, భారతి, మురళినాయక్, అరుణకుమారి, పాల్గొన్నారు. **గాలివీడు:** స్థానిక బాలురు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బి.రెడ్డెన్న ఉపాధ్యాయులందరూ కలిసి మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో గాలివీడు ప్రాథమిక వైద్యా ధికారి మాధవి, విద్యార్థులు పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని కొత్తపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జయంతి వేడుకలు ప్రధా నోపాధ్యాయురాలు జయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్య క్రమంలో రాజయ్య, సుకన్య, శ్రీనివాసులు, రాఘవులు, సురేంద్ర, రామ సుబ్బారెడ్డి శశిధర్, పీడీ బాల శేఖర్, కృష్ణవేణి, శివయ్య, శ్రీకాంత్ బాబు పాల్గొన్నారు. **సుండుపల్లి :** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠ శాలలో దళిత, ప్రజా సంఘాలు, బిసి నాయకుల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సుండుపల్లె ప్రభుత్వ అధికారి సునీల్ కుమార్ నాయక్, మాజీ ఎంపిపి, ఎంకెఆర్ జూని యర్ కళాశాల ప్రిన్సిపల్ శైలజ, బిసి సంఘం నాయకులు రమేష్ ఆచారి, వెంకటేష్ జనసేన పార్టీ నాయకులు వీర, రాణి ,రాజా, రామ శ్రీనివాసులు ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు మహాదేవ, ఎంఎస్‌పి నాయకుడు నాగ రాజ, ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీదేవి, యుటిఎఫ్ రాజంపేట మండల శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్రకౌన్సి లర్ చెంగల్‌రాజు, జిల్లా కార్యదర్శి వెంకట సుబ్బయ్య, రమణయ్య, ప్రధానకార్యదర్శి నాగేంద్ర, పాపయ్య, ఉపాధ్యా యుల, విద్యార్థులు పాల్గొన్నారు. **కలికిరి:** సావిత్రిబాయిపూలే జయంతిని రాష్ట్ర బిసి ఉద్యోగుల సమాఖ్య కార్యనిర్వాహక అధ్యక్షులు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ అధ్యక్షులు బాలాజి అధ్యక్షతన నిర్వహిం చబడింది. కార్యక్రమంలో ఉద్యోగులు సుబ్రమణ్యం, హరినాథ , శ్రీనివాస్ , శంకర్, భాస్కర్, చంద్రశేఖర్ ,జనార్ధన్ , మురళి ,రెడ్డిమోహన్ పాల్గొన్నారు.


సన్మానం పొందిన ఉపాధ్యాయులు

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

నియోజకవర్గం అభివృద్ధి చూసి ప్రజలు మరోమారు వైసిపి ఆశీర్వదించి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్‌రెడ్డి కోరారు. మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో నియోజ కవర్గస్థాయిలో కొత్త పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. లబ్ధిదారులచే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 40 ఏళ్ల రాజకీయ చరిత్ర 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా కొనసాగిన చంద్రబాబు నాయుడు లోకేష్ లు కుట్రలు చేయడమే పనిగా పెట్టుకున్నారు అని ఆరోపించారు. నియోజకవర్గంలో చరిత్రలో ఏనాడు లేని విధంగా అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో 6 మండలాల్లోనూ1312 మందికి వివిధ రకాల పెన్షన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంల వైసిపి మండల కన్వీనర్ చౌడేశ్వర్, ఎంపిడిఒ ఆనంద్ కుమార్, ఎంపిపి అనసూయమ్మ, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సురేంద్రనాథ్, రాష్ట్ర నాయకులు బైశాని చంద్రశేఖర్ రెడ్డి, కొండా సిద్ధార్థ, ఏరియా కో-ఆర్డినేటర్ సురేష్ కుమార్‌రెడ్డి, ఆరు మండలాలలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. **నిమ్మనపల్లి :** ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన వివిధ పింఛన్లను ముష్టూరు సచివాల యంలో ఉద్యోగులతో కలిసి సర్పంచు చంద్రాయుడు పింఛన ఁదారులకు పంపిణీ చేశారు. ప్రస్తుతం పింఛను రూ.2750లకు పెంచి ఒక్కొక్క పింఛనుదారులకి ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పంచాయతీలో నూతనంగా 25 మంది లబ్ధిదారులకు పింఛన్లను మంజూరు చేశామన్నారు. ఎంపిడిఒ లీలా మాధవి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వృద్ధాప్య-65, వితంతు-45, వికలాంగుల-24, డప్పు కళాకారుల-2 మొత్తం 136 పింఛన్లు మంజూరు అయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు వర ప్రసాద్, మీనాక్షి, గురు రాజ్, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. **కలకడ:** పింఛను కానుకలను పంపిణీ చేసినట్లు ఎంపిపి శ్రీదేవి రవికుమార్ తెలిపారు. మండలం లోని కె.దొడ్డిపల్లి, రాతికుంటపల్లి, బాలయ్యగారిపల్లె, పంచాయతీలలోని సచివాలయం లో పింఛను కానుకలను పంపిణీ చేశారు .కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ కమలాకర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ జనార్ధన్ నాయుడు, గుర్రప్ప , గ్రామస్తులు పాల్గొన్నారు. **గాలివీడు :** మాజీ మండల ఉపాధ్యక్షుడు ఆర్.రమేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అరవీడు గ్రామ సచివాలయంలో పెన్షన్‌ను లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, మండల కో-ఆప్షన్‌మెంబరు నిజాంవలి, జిల్లా సోషల్ మీడియా కో-కన్వీనర్ ఎం.భరత్‌కుమార్‌రెడ్డి, ఎం.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యం


విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఇక్బాల్ అహ్మద్

ప్రజాశక్తి-కలికిరి

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు సిఎం జగన్ లక్ష్యమని ముస్లిం మైనార్టీ రాష్ట్ర కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ అన్నారు. మంగళవారం స్థానిక మహల్ జడ్పీ హైస్కూల్లో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారని తెలిపారు. ప్రతి పేద విద్యార్థి ఉన్నత చదువులు చదుకొని రాష్ట్ర, దేశ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. గడిఉర్దూ స్కూల్లో మైనార్టీ సీనియర్ నాయకుడు జుబేర్ అహ్మద్, పంచాయతీ సర్పంచ్ పిబి.ఐషా ఆధ్వర్యంలో ట్యాబ్‌లు పంపిణీ చేశారు. అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన లాంటి కార్యక్రమాలు ఎన్నో పేద విద్యార్థుల సిఎం ప్రవేశపెట్టారని అన్నారు. కార్యక్రమంలో మహల్ జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, చంగల్ రాయులు, స్కూల్ కమిటీ చైర్మన్ భాష, మండల కో ఆప్షన్ మెంబెర్ రిజ్వానా, సర్పంచ్ రియాజ్, అద్దవారి పల్లి సర్పంచ్ గంగయ్య, మండల కన్వీనర్ చింతల రమేష్ రెడ్డి, పల్లవోలు గ్రామ సర్పంచ్ బీబీ ఆయిషా, ఇస్తియాక్ అహ్మద్, విద్యా కమిటీ చైర్మన్ షామిల్ల, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. **గుర్రంకొండ :** 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని నారద రెడ్డి ఆధ్వర్యంలో టి.రాచపల్లి గ్రామం బురజపల్లిలో మంగళవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆహ్వానితుడు యోగేంద్ర, జడ్పిటిసి సమ్రిన్ ముక్తియార్, ఆర్‌బికె చైర్మన్ జయచంద్రారెడ్డి విద్యార్థులకు ట్యాబ్ లను అందించారు. కార్య క్రమంలో ఎంపిటిసి రాధ, ఎంపిడిఒ వెంకటేశ్వర్లు, ఆర్‌బికె డైరెక్టర్ మురా షావలి పంచా యతీ కార్యదర్శి పాల్గొన్నారు.

పేదలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-గుర్రంకొండ

మాజీఎంపిపి నక్కసిద్దయ్య 22వ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు మంగళవారం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు దుస్తులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. సేవాదృకృథంతో మరిన్ని సేవాకార్య క్రమా లు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో రాజు, సతీష్ కుమార్ పాల్గొన్నారు.

దొరస్వామి నాయుడు విగ్రహాన్ని పునర్నిర్మించాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పాత జూనియర్ కళాశాలలో పాలెం దొరస్వామి నాయుడు విగ్రహాన్ని పునర్నిర్మించాలని బలిజ సంఘం అధ్యక్షులు గూడూరు గురుప్రసాద్, దొరస్వామి నాయుడు ముని మనవడు బలరాం నాయుడు, శివశంకర్ నాయుడు కోరారు. ఆ మేరకు మంగళవారం వారు ఎంపీ వైఎస్ అవి నాష్‌రెడ్డి, పాడా ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి, వైఎస్ భాస్కర్‌రెడ్డి, వైఎస్ మనోహర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ పాత జూనియర్ కళాశాల స్థల ప్రదాత దొరస్వామి నాయుడు విగ్రహం ఇటీవల నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి చేసే క్రమంలో ఆయన విగ్రహాన్ని తొలగించారని తెలిపారు. ఆ సందర్భంగా విగ్రహాన్ని మళ్లీ ఏర్పాటు చేస్తామని చెప్పారన్నారు. ఆ మేరకు త్వరలోనే విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నారని తెలిపారు. దీనిపై విమర్శలు చేయ వద్దని వారన్నారు. కార్యక్రమంలో బలిజసంఘ ఉపాధ్యక్షులు కొంగన పల్లి రవిశంకర్, తోటంశెట్టి హరికృష్ణ, నక్క విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

నీటి కనెక్షన్లను క్రమబద్ధీకరించాలి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

మున్సిపాలిటీ పరిధిలో రోడ్ల మరమ్మతుపై ప్రత్యేకదృష్టి పెట్టాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన అమేనిటీ కార్య దర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అక్రమ నీటి కనెక్షన్లు గుర్తించి, వాటిని క్రమబద్ధీకరించాలన్నారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్క రించాలన్నారు. సమావేశంలో మున్సిపాలిటీ డిఇ గుర్రప్ప, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

పింఛన్ల తొలగింపులో వాస్తవాలు ప్రకటించాలి

ప్రజాశక్తి - చాపాడు

పింఛన్ల తొలగింపుపై ప్రభుత్వం వాస్తవాలు ప్రకటించాలని జిల్లా టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి పి.మునిశేఖర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అవాస్తవాలు పదేపదే ప్రచారం చేసి ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేయడం ప్రభుత్వానికి మంచి పద్ధతికాదన్నారు. రాష్ట్రం విడిపోయిన నాటికి ఎపిలో 35 లక్షల పింఛన్లు ఉండేవన్నారు. అప్పట్లో వృద్ధులు, వితంతువులకు రూ.200, విభిన్న ప్రతిభావంతులకు రూ.500 ఇచ్చేవారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం టిడిపి హయాంలో వృద్ధులకు రూ.1000, విభిన్న ప్రతిభావంతులకు రూ.1500 పెంచారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లకు రూ.750 పెంచి దానిని గొప్పగా ప్రచారం చేసుకోవడం సరికాదన్నారు. అసత్య ప్రచారాలు మానుకొని పింఛను రూ.3000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.


భూ బదలాయింపు రికార్డులను పరిశీలిస్తున్న ఆర్‌డిఒ మురళి

రికార్డులను పక్కాగా నిర్వహించండి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండలంలో రెవెన్యూ రికార్డులను పక్కాగా నిర్వహించాలని మదనపల్లి ఆర్‌డిఒ ఎం.ఎస్ మురళి అన్నారు. మంగళవారం నిమ్మనపల్లిలో ఆయన పర్యటించారు. నిమ్మనపల్లికి చెందిన సింగరాజు.హేమలత, సింగరాజు, రెడ్డమ్మ, సింగరాజు. రామప్ప, సింగరాజు.శివరాం ప్రసాద్ లకు సంబంధించిన సర్వేనెంబర్ 432, 433/1,2,3 లోని 1.42 సెంట్ల ఉమ్మడి వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చుకొనుటకు దరఖాస్తు చేసుకున్నారు. మంగళవారం ఆర్‌డిఒ తహశీల్దార్ సిఆర్.మంజుల, భూరీ-సర్వే డిటి సిరాజుద్దీన్‌లతో కలసి భూమిని పరిశీలించారు. మండల సర్వేయర్ మురళిని వివరాలు అడిగి తెలుసుకుని, రికార్డులను పరిశీలించారు. భూ బదలాయింపులు చట్టప్రకారం జరగాలని తెలిపారు. రెవెన్యూ రికార్డులను పక్కాగా నిర్వహించి, ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి కాకుండా కాపాడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ రాంప్రసాద్, విఆర్ఒ రజనీకాంత్, విఆర్‌ఎలు రవి, శ్రీనివాసులు, చిన్నరెడ్డప్ప పాల్గొన్నారు.


ఇదేంఖర్మ కార్యక్రమంలో టిడిపి నాయకులు

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి-రామసముద్రం

మండలంలోని మూగవాడి పంచాయతీలో మంగళవారం ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని మండలపార్టీ అధ్యక్షులు విజయ్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, మండల పరిశీలకులు ఆర్‌జె వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని దౌర్జన్యాలతో పారిపాలన కొనసాగిస్తూ అభివృద్ధిని మరచి పోయారని విమర్శించారు. వాస్తవ పరిస్థితులను ప్రజల్లోకి తీసుకెళ్తున్న టిడిపి నాయకులపై దాడి చేయడం చాలా హేయమైనచర్య అన్నారు. ఎన్నికల కోసమే ప్రజలలో ఏర్పాటు వాదాన్ని, హింసవాదాన్ని భావోద్రేకాలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ మండలపార్టీ అధ్యక్షులు నారాయణరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, పి.సుధాకర్‌రెడ్డి,శివ, మహిళాప్రధాన కార్యదర్శి విజయమ్మ, ప్రశాంతి, సిసి వెంకటరమణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులతో సహపంక్తి భోజనం

గాలివీడు : జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి జాకీర్ హుస్సేన్ మంగళవారం నూలువీడు ఎస్‌సి బాలుర వసతిగృహంలో సహపంక్తి భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన వంటలను పరిశీలించి మరుగుదొడ్లను తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి అల్పాహారాన్ని స్వీకరించారు. పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు మంచి మార్కుల్లో ఉత్తీర్ణులు కావాలన్నారు. కార్య క్రమంలో వసతిగృహసంస్థ అధికారులు, రవిబాబు, రవీందర్‌నాయక్ పాల్గొన్నారు.


ప్రజలకు సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ‘ కొరముట్ల ’

ప్రజాశక్తి-పుల్లంపేట

వైసిపి ప్రభుత్వం అర్హులందరికి సంక్షేమ పథకాలను అందిస్తోందని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. పుల్లంపేట మండలంలోని పొత్తనవారిపల్లి గ్రామ సచివాలయ పరిధిలో మంగళవారం వైసిపినాయకులు కొల్లంగంగిరెడ్డి, సర్పంచ్ పంజం సుభాషిని ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గడపగడప కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభు త్వం చేపడుతున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల నుంచి వస్తున్న వినతులను అధికారులతో చర్చించి పరిష్కరించారు. పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ముస్తాకు, జడ్పిటిసి రామనాథం, విజయకుమార్ రెడ్డి, శంకర్ రెడ్డి, నలిని కుమార్ రెడ్డి, రంగారెడ్డి, వెంకటరెడ్డి, మణి, శ్రీకాంత్, తాహశీల్దార్ నరసింహారావు, వై.మల్లి కార్జునరెడ్డి, ఎంపిడిఒ ప్రకాశం, ఎస్ఐ సుబ్బారెడ్డి, ఎంపి టిసిలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

తంబళ్లపల్లి : ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో మంగళవారం మదనపల్లె తిరుమల మెడికేర్ ఆస్పత్రి వరుణ్ కుమార్ రెడ్డి, లక్ష్మీ శ్రీరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు వెయ్యి మందికి పలు రకాల పరీక్షల నిర్వహించి చికిత్సలు చేశారు. 50వేల రూపాయల విలువ చేసే మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది జోష్ణ, భానుప్రియ, అనూష, భారతి, నరేష్ కుమార్, యశ్వంత్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు

ప్రజాశక్తి-కలకడ


వృద్ధుడికి చికిత్సఅందిస్తున్న 108 సిబ్బంది

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలైన సంఘటన మండలంలో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. మండలంలోని నడిమిచర్ల పంచాయతీ అగ్రహారంకు చెందిన సి.నాగులు అనే వృద్ధుడు అగ్రహారం నుండి కదిరాయ చెరువుకు వెళ్లే మార్గములో ఉన్న కల్వర్టర్ దిమ్మెపై కూర్చుని ఉండగా, కర్ణాటక నుండి ఇటు కల లోడుతో వచ్చిన లారీ మలుపు వద్ద తిరుగుతూ వృద్ధుడిని ఢీకొంది. ప్రమాదంలో నాగులు ఎడమ కాలు నుజ్జునుజ్జు అయి పోయి కాలికి ఉన్న రెండు వేళ్ళు సైతం విరిగిపోయినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదానికి లారీ డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని స్థానికులు పేర్కొన్నారు. 108 సిబ్బంది ప్రమాదానికి గురైన వ్యక్తిని చికిత్స నిమిత్తం పీలేరు తరలించినట్లు తెలిపారు.





సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్

స్మార్ట్ మీటర్ల భారం తగదు : సిపిఎం

- 7న పూలే సర్కిల్‌లో నిరసన

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం 200 యూనిట్ల విద్యుత్ వినియోగం దాటిన వినియోగదారులందరికీ స్మార్ట్ ప్రిపెయిడ్ మీటర్లు బిగించి, ఆ డబ్బును ప్రజల నుంచి వసూలు చేస్తామన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సిపిఎం నగర కార్యదర్శి ఎ.రామ్మోహన్ డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రాష్ట్రంలో ప్రీపెయిడ్ మీటర్ల అమలును తక్షణమే మానుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న గ్రాంట్ కోసం రాష్ట్రంలో ప్రజానీకం మీద భారాల మోపటం సమంజసం కాదన్నారు. విద్యుత్ పంపిణీ సంస్థలు ఒక వైపు నష్టాల్లో కొనసాగుతూ ప్రజల మీద ఆర్థిక భారం మోపుతూ, మరోవైపు స్మార్ట్ మీటర్ల పేరుతో అదనపు భారం మోపడం ఏరకంగా సమంజసమని ప్రశ్నించారు. నగరంలో 1,20,000 కనెక్షన్లు ఉన్నాయని, వీటిలో కేటగిరి-2 కింద 38వేల కనెక్షన్లు ఉన్నాయన్నారు. మిగిలిన 82,000 కనెక్షన్ల విని యోగ దారులందరికీ స్మార్ట్ మీటర్లు బిగించాలని ప్రయత్నం చేస్తోందని చెప్పారు. స్మార్ట్ మీటర్ల వల్ల అదనపు భారం తప్ప ప్రజానీకానికి ఒరిగేదేమీ లేద న్నారు. సిపిఎం మొదటి నుంచి విద్యుత్ పంపిణీ సంస్థలను ప్రయివేటీకరణ దిశగా మారు స్తున్నారని చెబుతోందన్నారు. ఇప్పటికే ట్రూ అప్ చార్జీల పేరుతో రూ.3000 కోట్లకు పైగా భారం మోపి 36 నెలలుగా వసూలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. గోరుచుట్టు మీద రోకటి పోటులా ఒకవైపు ట్రూ అప్ ఛార్జీలు, మరోవైపు స్మార్ట్ మీటర్ల పేరుతో అదనపు భారాలు వేయ టం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని విమర్శించారు. ప్రతి ఇంటికీ స్మార్ట్ మీటర్ల బిగింపునకు వ్యతిరేకంగా ఈ నెల 7న ఉదయం 10 గంటలకు పాత బస్టాం డ్‌లో ఉన్న పూలే సర్కిల్లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. వినియోగదారులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రారెడ్డి, నగర కమిటీ సభ్యులు ఓబులేసు, పరుక్ హుస్సేన్, ముహబూబ్ తార పాల్గొన్నారు.

గృహ నిర్మాణాల్లో పురోగతి సాధించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యం మేరకు గృహ నిర్మాణ పనుల్లో పురోగతి సాధించాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సభాభవన్‌లో మున్సిపల్ కమిషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, శిక్షణా కలెక్టర్ రాహుల్ మీనా లతో కలిసి జగనన్న హౌసింగ్ కాలనీల్లో గృహ నిర్మాణ పనుల పురోగతి, ప్రాధాన్యత భవన నిర్మాణాల అభివృద్ధి పనులు తదితర అంశాలపై మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని..సంబంధిత అధికారులను ఆదేశించారు.

అవ్వాతాతలకు కానుక : డిఆర్‌ఒ

కడప : అవ్వాతాతలకు పింఛను మొత్తం రూ. 250 పెంచి కానుకగా ప్రభుత్వం ఇచ్చిందని జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం బహిరంగ సభ నుంచి "పెంచిన వైఎస్ఆర్ పెన్షన్ కానుక" మొత్తాన్ని లబ్ధిదారులకు నేరుగా అందజేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విసి ద్వారా ప్రారంభించారు. కార్యక్రమానికి స్థానిక విసి హాలు నుంచి డిఆర్ఒ, డిఆర్‌డిఎ పెద్దిరాజు అధికారులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం జిల్లాకు చెందిన 2,56,847 మంది లబ్ధిదారులకు మంజూరైన. వైఎస్ఆర్ పెన్షన్ కానుక లబ్ధి మొత్తం రూ.70,89,00,250,00ల మెగా చెక్కును అందజేశారు. అనంతరం 'వైఎస్ఆర్ పెన్షన్ కానుక' పథకం వివరాలకు సంబంధించిన పోస్టర్లను వారు ఆవిష్కరించారు. జిల్లాలో కొత్తగా మరో 7,609 మందికి పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. గ్రామ, వార్డు వాలంటీర్లు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మెప్మా , బ్యాంకు అధికారులు, వృద్ధులు, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డుల్లో వసతులు కల్పించాలి

కడప : కడప మార్కెట్‌యార్డుల్లో మౌలిక వసతులు కల్పించాలని ఉప ముఖ్యమంత్రి ఎస్. అంజాద్‌బాషా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కడప మార్కెట్‌యార్డులో మొదటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పండించిన పంటలను మార్కెట్ యార్డులో విక్రయించేందుకు సుదూర ప్రాంతాల నుండి రైతులు, వ్యాపారస్తులు వస్తారని మార్కెట్ యార్డు నందు సదుపాయాలు మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. మార్కెట్ యార్డు అభివృద్ధికి తగిన వనరులు గుర్తించాలని చెప్పారు. సమావేశంలో కడప మార్కెట్ యార్డ్ చైర్మన్ బంగారు గంగాదేవి, వైస్ చైర్మన్ సయ్యద్ ఇబ్రహీం మియాన్, డైరెక్టర్ బంగారు నాగయ్య యాదవ్ తో పాటు ఇతర డైరెక్టర్లు, సెక్రటరీ బాల వెంకటరెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ అజాద్, నాయకులు షేక్ మహమ్మద్ షఫీ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంధ విద్యార్థులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి -కడప అర్బన్

నగరంలోని ప్రభుత్వ అంధుల ఉన్నత పాఠశాలలో జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ది బ్లైండ్ సంస్థ సహకారంతో లూయిస్ బ్రెయిలీ 214 వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం అంధ విద్యార్థులకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్ఎస్ఎస్ పిఒ అంబవరం ప్రభాకర్‌రెడ్డి, వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణకిషోర్, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి హాజరై పోటీలను ప్రారంభించారు. విజేతలకు ఈనెల 4న బ్రెయిలీ జయంతి సందర్భంగా బహుమతులు అందజేస్తామని చెప్పారు.



పోటీల ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న ఎన్ఎస్ఎస్ పిఒ

జెసిటిఎ కృషి అభినందనీయం

కడప : ప్రభుత్వ కళాశాల అధ్యాపకుల, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వ పురుషుల కళాశాల అధ్యాపక సంఘం (జెసిటిఎ) చేయూతనివ్వడం అభినందనీయమని ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి రవీంద్రనాథ్ అన్నారు. మంగళవారం తన ఛాంబర్‌లో నూతన సంవత్సర క్యాలెండరును అధ్యాపక సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల అధ్యాపకుల సంఘం ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షులు డాక్టర్ శశికాంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి లెఫ్టినెంట్ నీలయ్య, జిల్లా ఆర్థిక కార్యదర్శి పి. రామకృష్ణ, జోనల్ అధ్యక్షులు పి. కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, అధ్యాపకులు డాక్టర్ ఎం.వి సురేష్‌బాబు, శివరాం, డాక్టర్ సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర విద్యా సమీక్ష విభాగం కన్వీనర్‌గా షాబుద్దీన్

కడప అర్బన్ : రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ (రూట) విద్యా సమీక్ష విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా నగర పాలక ఉర్దూ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు షేక్. షాబుద్దీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పది సంవత్సరాలుగా షాబుద్దీన్ ఉర్దూ పాఠ్య పుస్తకాల, ఉపాధ్యాయ కరదీపికల రచయితగా విశేష కృషి చేస్తున్నారని రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లయన్ ఖమాల బాషా, సయ్యద్ ఇక్బాల్, కార్యనిర్వాహక అధ్యక్షులు ఫిరోజ్ బాషా అభినందించారు.

మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. మంగళవారం ఉదయం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఇన్‌ఛార్జి ఎంపిపి, కొత్తమాదవరం ఎంపిటిసి బోగా గీతాదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం ఎంపిడిఒ రెడ్డయ్య నిర్వహించారు. సమావేశానికి అజెండా ప్రకారం అన్ని శాఖల సంబంధించిన అధికారులు హాజరయ్యారు. ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కానీ, ప్రజలకు ఉపయోగపడే ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు కూడా చేపట్టకపోవడంతో అధికార పార్టీకి చెందిన సర్పంచులే సమావేశాన్ని బహిష్కరించారు. గొల్లపల్లి సర్పంచ్ లక్ష్మీనారాయణరెడ్డి కొండమాచుపల్లి సర్పంచ్ శివ నారాయణ బాయ్ కాట్ చేశారు. అధికారులు సక్రమంగా పని చేయడం లేదని చెప్పి వెళ్లిపోయారు. అనంతరం హౌసింగ్ ఎఇ కృష్ణయ్య మాట్లాడుతూ మండలానికి పక్క గృహాలు 1064మంజూరయ్యాయని అందులో 670 సొంతంగా నిర్మించుకున్నారని చెప్పారు. మిగిలినవి వివిధ దశలో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రాథమిక హెల్త్ సెంటర్ డాక్టర్ మాట్లాడుతూ చలికాలంలో విషజ్వరాలు ప్రబలే ప్రమాదముందని ఎప్పటికప్పుడూ ప్రజలు వైద్యులను సంప్రదించి సరైన వైద్యం చేయించుకోవాలని చెప్పారు. తహశీల్దార్ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ రేషన్ బియ్యాన్ని అక్రమంగా విక్రయిస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఎంపిడిఒ, తహశీల్దార్, ఇన్‌ఛార్జి ఎంపిపి చేతుల మీదుగా లబ్ధిదారులకు కొత్తగా మంజూరైన పింఛన్లను అందజేశారు. సమావేశంలో అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు చర్చించకపోవడం శోచనీయం.



పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జరిగిన సిఐటియు 16వ రాష్ట్ర మహాసభల సందర్భంగా గ్రూపు చర్చల్లో పాల్గొన్న జిల్లా ప్రతినిధులు

ఓటర్ల సవరణ జాబితా పూర్తి చేయాలి

ప్రజాశక్తి - కడప

ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా - 2023ను పూర్తి చేయాలని భారత ఎన్నికల కమిషన్ రోల్ అబ్జర్వర్ పి.ఎస్. ప్రద్యుమ్న అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాలులో కలెక్టర్, కమిషనర్‌తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్జర్వర్ ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా పురోగతిని జిల్లాలో నియోజకవర్గాల వారీగా అడిగి తెలుసుకున్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెలలో తుది ఎన్నికల జాబితా ప్రచురణ నేపథ్యంలో గత డిసెంబ నెల 25 నాటికి జిల్లా ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితాను ఇప్పటికే సిద్ధం చేయాలని సంబంధితాధికారులను ఆదేశించామని చెప్పారు. అందుకు సంబంధించిన కార్యాచరణ పురోగతిపై ఇఆర్ఒలు, ఎఇ ఆర్ఒలకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాల్లో కొత్తగా ఓటు నమోదు కోసం ఫారమ్-6, నకిలీ ఓటర్లు, ఇతర ప్రదేశాలకు వలస పోయిన వారు, మరణించిన వారు, కొత్తగా వివాహం అయ్యి వేరే ఊళ్లకు వెళ్లిన వారు, పున రావృతం అయిన పేర్లు వంటి తొలగింపునకు ఫారమ్-7, మార్పుల కోసం ఫారమ్-8 లను ఉపయోగిస్తూ జాబితాను పూర్తి చేయాలన్నారు. 18-19 వయస్సులో ఉన్న వారు, ట్రాన్స్ జెండర్లు, నిరాశ్రయుల జాబితా తయారీలోను తహశీల్దార్లు, ఇఆర్ఒలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కలెక్టర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమీషన్ విధి విధానాల మేరకు జిల్లాలో అన్ని కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు. రానున్న ఎన్నికలకు సంబంధించి చేపడుతున్న నిర్వహణ ఏర్పాట్ల పురోగతిని రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించారు. నిర్దేశిత లక్ష్యం మేరకు జిల్లాలో అన్ని పనులను పూర్తి చేశామన్నారు. కార్యక్రమంలో డిఆర్ఒ గంగాధర్ గౌడ్, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీఓల ధర్మాచంద్రారెడ్డి, శ్రీనివాసులు, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, ఎన్నికల నోడల్ అధికారి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎన్నికల అధికారి ప్రద్యుమ్న

సమాజ దార్శనికురాలు సావిత్రిబాయి పూలే



పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జెవివి, యుటిఎఫ్ మహిళా నాయకులు

ప్రజాశక్తి - బద్వేలు

తొలితరం మహిళా ఉపాధ్యాయునీ, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే సమాజ దార్శనికురాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం సావిత్రిబాయి పూలే 192వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాదన విజయ కుమార్ మాట్లాడుతూ పూలేకు తొమ్మిదేళ్ల వయసులోనే జ్యోతిబాపూలేతో బాల్య వివాహం చేసుకున్నారని, భర్త ప్రోత్సాహం, సహకారంతో విద్యనభ్యసించారని చెప్పారు. భర్త అడుగుజాడల్లో నడుచుకుంటూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వారికి విద్యనందించేందుకు కృషి చేశానన్నారు. మహిళలు చదువుకునేందుకు అవకాశం లేని రోజులలో వారికోసం ప్రత్యేక పాఠశాల ప్రారంభించి స్త్రీ విద్య కోసం కృషి చేశారన్నారు. అందుకే తొలి మహిళా ఉపాధ్యాయునిగా సావిత్రి బాయి పూలే గుర్తింపు పొందారున్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ గోపవరం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరదాసరి క్రిస్టఫర్, సి.కంచిరెడ్డి, ట్రెజరర్ యం.రామచంద్రయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు కె.థామస్ ఫ్రాన్సిస్, లాజరయ్య, వెంకటరమణ పాల్గొన్నారు. **పోరుమామిళ్ల :** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ , ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు ప్రిన్సిపల్ డాక్టర్ నరేష్ అధ్యక్షతన జూవాలజీ విభాగపు ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రకాష్‌రావు, సీనియర్ లెక్చరర్ సులోచన, ఎంబిడి ఈశ్వరయ్య, చైతన్య, పీడీ నరసింహా రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు. **కడప :** భారత తొలి ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే సమాజానికి అందించిన సేవలు ఎనలేనివని జిల్లా బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు, జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు నాగయ్య యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శివ యాదవ్, సి ఆర్ ఐ సునీల్ జయంత్, షిండే రవిచంద్ర, గువ్వల మధుసూదన్ రావు, పస్తం అంజి, జింక లక్ష్మీదేవి, ఆర్ల గంగయ్య, త్రివిక్రమ్ పాల్గొన్నారు. **ఎన్ఎస్ ఎస్, డబ్ల్యు ఇసి ఆధ్వర్యంలో..** ఎన్ఎస్ ఎస్, మహిళా సాధికారకత విభాగం ఆధ్వర్యంలో కడప ప్రభుత్వ పురుషుల కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి రవీంద్రనాథ్, కన్వీనర్ డాక్టర్ యు. రమ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ వై. సావిత్రి, శివరామకృష్ణ, అధ్యాపకులు రాజేశ్వరి,రవి శేఖర్, శాంతి లత, వెంకటలక్ష్మి, కల్పన,శ్రీనిత, రేఖ పర్వీన్, పాల్గొన్నారు. **కడప అర్బన్ :** సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు రుతు ఆరోగ్య మేరీ అధ్యక్షతన యుటిఎఫ్ భవన్ లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ సుజాత రాణి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకురాలు సరస్వతి, యుటిఎఫ్ సీనియర్ నాయకురాలు ఉషా తులసి మహిళ యుటిఎఫ్ నాయకులు ప్రత్యూష శ్రీదేవి, విజయలక్ష్మి, మాధవి, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ్ కుమార్, పాలెం మహేష్ బాబు, ట్రెజరర్ నరసింహారావు, నాయకులు కిరణ్ కుమార్, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

మహిళా చైతన్యంతోనే మహనీయుల త్యాగాలకు ఫలితం ఉంటుందని బిసి సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మాస కోదండరాం పేర్కొన్నారు. మంగళవారం చదువుల తల్లి సావిత్రి బాయి పూలే జయంతి నగరంలోని రాజు హై స్కూలులో నిర్వహించారు. స్కూలు కరస్పాండెంట్ పార్వతమ్మ, ప్రధానోపాధ్యాయులు బొజ్జా ఓబయ్య యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి, కేక్ కట్ చేశారు. బిసి సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు విద్యాసామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు పీర్ల. గంగాధర్ యాదవ్, బిసి నాయకులు రమేశ్, వెంకటేష్, సురేంద్ర, ఆంజనేయులు, వరలక్ష్మి, మహేశ్వరి, స్వప్న, జబీన, హిమబిందు, శాంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహిళలను సన్మానిస్తున్న నాయకులు, పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాస కోదండరామ్

జిఒలను ఉపసంహరించుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్రంలో రోడ్‌షోలు, ర్యాలీలు నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జిఒను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికే జిఒ తీసుకొచ్చిందని తెలిపారు. పోలీసులకు సర్వాధికారాలు కట్టబెట్టడం ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదమని పేర్కొన్నారు. పోరాడి సాధించుకున్న పౌరహక్కుల్ని ఏ పేరుతో అణచివేసినా సిపియం వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఇప్పటికే కార్మికులు, రైతులు, ప్రజలు తమ కోర్కెలు, హక్కులకోసం ఆందోళనలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం అణచివేస్తున్నదని తెలిపారు. ప్రధాన పట్టణాలలో సభలు జరుపుకోడానికి అవసరమైన మైదానాలను కేటాయించాలని పేర్కొన్నారు. ప్రదర్శనలకు అనుమతినివ్వాలని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, పౌరహక్కుల సంఘాలు, న్యాయకోవిదులు దీన్ని వ్యతిరేకిస్తూ ముందుకు రావాలని తెలిపారు. **చీకటి జీవోలు దుర్మార్గం : టిడిపి** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలు రోడ్డుపైకి రాకుండా అడ్డుకునేందుకు తీసుకువచ్చిన చీకటి జీవోలు ఉపసంహరించుకోవాలని టిడిపి సభ్యులు ఆర్. శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం గాయత్రి టవర్స్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు రోడ్డు షోలో, బహిరంగ సభలో ప్రజల ప్రాణాలు కోల్పోవడం ప్రభుత్వ వైఫల్యం అని విమర్శించారు. జెడ్ కేటగిరి ఉన్న చంద్రబాబు సభకు, రక్షణకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని చెప్పారు. కార్యక్రమంలో జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి హరి ప్రసాద్ పాల్గొన్నారు. **ప్రతిపక్షాలను అణగదొక్కేందుకే.. కడప :** రాష్ట్ర ప్రభుత్వం రోడ్లపై సభలు, ర్యాలీలు నిషేధించడం ప్రతిపక్షాలను అణగదొక్కే చర్యలో భాగమేనని, రక్షణ కల్పించాలన్సిన పోలీసులు, రక్షణ కల్పించకుండా ముందస్తు అనుమతితో సభల నిర్వహించిన వారిపై కేసులు పెట్టడం దుర్మార్గమని జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి మునిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుల సభలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా అది ప్రభుత్వ వైఫల్యమేనన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాసులరెడ్డి



మాట్లాడుతున్న వికాస్ హరికృష్ణ



ఆస్పత్రి ఎదుట ఆందోళన చేస్తున్న మృతురాలి బంధువులు

వైద్యుల నిర్లక్ష్యంతో గర్భిణి మృతి

ప్రజాశక్తి - కడప అర్బన్

వైద్యుల నిర్లక్ష్యం కారణంగా నిండు గర్భిణి మృతి చెందిన సంఘటన మంగళవారం కడప నగరంలో చోటు చేసుకుంది. వివరాలు.. అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణానికి చెందిన ఆరిఫా (20) అనే గర్భిణిని వైద్య పరీక్షల నిమిత్తం ఆమె తల్లి కౌసర్, సోదరుడు ఖాజా నగరంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. కాన్పు ఈనెల 7న అవుతుందని వైద్యులు చెప్పి అంతలోనే సీరియస్‌గా ఉందని మత్తు రెండు డోసులు అధికంగా ఇచ్చారని మృతురాలి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఆపరేషన్ చేసి మగబిడ్డను బయటకు తీశారని తెలిపారు. మత్తు ఎక్కక ముందే ఆపరేషన్ చేయడంతో అరిఫా మృతిచెందిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆపరేషన్ సమయంలో ఫిట్స్ వచ్చాయని చెప్పి మరో ఆసపత్రికి తరలించారని, అక్కడ మంగళవారం తెల్లవారుజామున మృతిచెందిందని వైద్యులు చెప్పారని వాపోయారు. వాస్తవానికి వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తమ బిడ్డ చనిపోయిందని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. ఈనేపథ్యంలో వారు ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. పోలీసులు సంఘటనా స్థలానికిచేరుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి- అట్లూరు

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల చేత పనులు చేయిస్తున్న ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని డిమాండ్ చేశారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల చేత హెచ్ఎం వాటర్ క్యాన్లను మోయించారని చెప్పారు. దీనివల్ల పిల్లలకు ఏదైనా జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని ఆయన ప్రశ్నించారు. ఇటీవల బద్వేల్ బాలుర ఉన్నత పాఠశాల 9వ తరగతి చదువుతున్న విద్యార్థి మధ్యాహ్నం సమయంలో చింత చెట్టు నుంచి పడి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితులలో విద్యార్థులను రోడ్ల మీదికి పంపి పనులు చేయించుకోవడం ఉపాధ్యాయులకు తగదన్నారు. అట్లూరులో విద్యార్థుల చేత పనులు చేస్తున్నటువంటి హెడ్మాస్టర్ పై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆయన డిమాండ్ చేశారు.

ఎస్ఎ-1 పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి : డిఇఒ

కడప అర్బన్ : సమ్మేటివ్ అసెస్మెంట్-1 పరీక్షలను అన్ని యాజమాన్యాలు ప్రశాంతంగా నిర్వహించాలని, సిఆర్‌పిలు సకాలంలో పాఠశాలకు తగినని ప్రశ్న పత్రాలను అందజేయాలని డిఇఒ చెప్పలి దేవరాజు ఆదేశించారు. ఈనెల 4న నుంచి ప్రారంభం కానున్న రెగ్యులర్ సబ్జెక్ట్స్ ఎస్ఎ- 1 పరీక్షలు ప్రతి విద్యార్థికీ తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమంలో ప్రశ్న పత్రం ఇవ్వనునట్లు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని సిఎస్ఐ ఉన్నత పాఠశాలలో ఎస్ -1 పరీక్ష పత్రాల భద్రత, సపరేటింగ్, డిస్ట్రిబ్యూషన్ చేస్తున్న సిఆర్‌పిలకు సూచనలు చేశారు. కార్యక్రమంలో కడప ఎంఇఒ పాలెం నారాయణ, డిసిఇబి సిబ్బంది ప్రసాదు, సిఆర్‌పిలు, మండలం వనరుల కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

ఐక్య ఉద్యమాలను తీవ్రతరం చేస్తాం

కడప అర్బన్ : ఉపాధ్యాయుల విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని రూట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఇక్బాల్ పేర్కొన్నారు.మంగళవారం సిఎస్ఐ ఉన్నత పాఠశాలలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఫ్యాప్టో జిల్లా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్.ఇక్బాల్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా, ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శేఖర్ బాబు, ఎపిటిఎఫ్(257) రాష్ట్ర నాయకులు ఖాదర్ భాష లు మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేసే సాకుతో ప్రభుత్వ విద్యా రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని ఆరోపించారు. ఒకటో తేదీకి వేతనాలు ఇవ్వలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండడం దారుణం అన్నారు. కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నకేశవరెడ్డి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్ పాలెం మహేష్ బాబు, ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామ సుబ్బయ్య, సివి ప్రసాద్, ఎపిటిఎఫ్ 257 జిల్లా అధ్యక్షుడు ఎస్.భాస్కర్ రెడ్డి, రూటా జిల్లా అధ్యక్షులు షేక్ మహమ్మద్ ఇర్షాద్, ముజాహిద్ గురవయ్య పాల్గొన్నారు.

9న పాస్టర్లకు అవగాహన సదస్సు

కడప : మండల పరిధిలోని ఇందిరా నగర్‌లో ఉన్న క్రీస్తు సంఘం చర్చిలో ఈ నెల 9న జిల్లాలో ని 50 మండలాలకు చెందిన పాస్టర్లకు అవగాహన సదస్సు నిర్వహించనున్నామని వైఎస్ఆర్ కడప ఇండిపెండెంట్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె సుబ్బారాయుడు (ఫిలిప్) తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సదస్సుకు సంఘం గౌరవాధ్యక్షుడు చీకటి చార్లెస్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని చెప్పారు. సదస్సు లో పాల్గొన్న పాస్టర్లకు బహుమతులు అందజేయడం జరుగుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.

బుద్ధుని మార్గాలే వికాసానికి పునాదులు

కడప అర్బన్: బుద్ధుని మార్గాలే నేటి సమాజానికి సామాజిక వికాసానికి పునాదులు అవుతాయని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ అశోక్ కుమార్, విమర్శకుడు, కవి, పిల్లా విజయ్ కుమార్ స్వామి చెప్పారు. మంగళవారం స్పిరిట్స్ కళాశాలలో బుద్ధిష్ట కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు బౌద్ధ ధర్మం నేటి ఆవశ్యకత అన్న అంశం పైన వ్యాసరచన పోటీ నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రం బాగుపడాలంటే వైసిపి పాలన పోవాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్రం బాగుపడాలంటే వైసిపి పాలన పోవాలని టిడిపి కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్. అమీర్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం 36,37 డివిజన్లో టిడిపి ఆధ్వర్యంలో మన రాష్ట్రానికి ఇదేమిఖర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడాలని ఆయన పిలుపునిచ్చారు. **కలసపాడు :** టిడిపి మండల అధ్యక్షులు జి. వెంకటరామిరెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్, టిడిపి వాణిజ్య విభాగపు ఉపాధ్యక్షులు రంతు ఆధ్వర్యంలో ఎగువ రామాపురం పంచాయతీలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. నాయకులు ప్రతి ఇంటికీ తిరిగి ప్రభుత్వ వైఫలాల్యను వివరించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల గౌరవ సలహాదారు చెముడూరు నాగేంద్ర రావు, రామాపురం బూత్ కన్వనర్లు షేక్.రసూల్, వై. వెంకటరెడ్డి, వీరారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కె.రవిశంకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **పోరుమామిళ్ల :** రాష్ట్రానికి పట్టిన ఖర్మను వదిలించుకునేందుకు ప్రజల సిద్ధంగా ఉండాలని, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టిడిపి మండల అధ్యక్షుడు నగిరి భైరవ ప్రసాద్ పేర్కొన్నారు. పట్టణ అధ్యక్షుడు మస్తాన్ ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం పట్టణంలోని కోట విధి, ఉద్దీకట్ట విధి, తంబవ వీధులలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చాక సామాన్యుడు బతికే పరిస్థితి లేదని తెలిపారు. కార్యక్రమంలో శ్రీశైలం బోర్డ్ మాజీ సభ్యులు వెంకటసుబ్బయ్య, టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రామసుబ్బరావు, మాజీ సర్పంచ్ బాషా, మాజీ ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జాతీయ సమైక్యతా సభకు ఆహ్వానం

కడప : దక్షిణ భారత దేశంలో ప్రసిద్ధి చెందిన అనంతపురం జిల్లా పెనుగొండలో నిర్వహించబోయే హజరత్ బాబా ఫక్రుద్దీన్ సాహెబ్ ఉరుసుకు కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు నజీర్ అహ్మద్‌కు, ప్రముఖ కవులు సయ్యద్‌ఖాన్, డాక్టర్ అస్గర్‌ఖాన్, అలావుల్లా అత్తర్గాన్‌కు ప్రత్యేక ఆహ్వానం అందినట్లు పేర్కొన్నారు. కార్యక్రమాల్లో భాగంగా జాతీయ సమైక్యత ఉత్సవం బహుభాషా కవి సమ్మేళనం నిర్వహిస్తారన్నారు.

సర్పంచుల సమస్యలు పరిష్కరించాలి

పోరుమామిళ్ల : సర్పంచుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొని రెడ్డి శివచంద్ర రెడ్డి అధ్యక్షతన పట్టణంలో మండల సర్పంచులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 5న రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాల నుంచి వేల సంఖ్యలో సర్పంచులు సమావేశమై కార్యచరణ రూపొందిస్తామని చెప్పారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. కార్యక్రమంలో పోరుమామిళ్ల సర్పంచుల సంఘం అధ్యక్షులు రమణారెడ్డి, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి : కలెక్టర్

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పులివెందుల మోడల్ టౌన్‌లో భాగంగా జరుగుతున్న పలు అభివృద్ధి పనులను గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ విజయ్ రామరాజు పేర్కొ న్నారు. స్థానిక ఆర్అండ్‌బి అతిధిగృహం లో మంగళ వారం ఆయన అధికా రులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పులివెందులలో జరుగుతున్న పనులు నాణ్యతాలోపం లేకుండా చేయాలని ఆదేశించారు. అనంతరం 19 పనులు సంబంధించి జరుగుతున్న వివరాలను ప్రొజెక్టర్ ద్వారా అధికారులు కలెక్టర్‌కు వివరించారు. పనుల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని అధికారులకు సూచించారు. అనంతరం నగరవనం, క్రికెట్ స్టేడియం, ఉలమెల్ల చెరువు పనుల గురించి ఆరా తీశారు. కార్యక్రమంలో పాడా ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి, వైఎస్ మనోహర్‌రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ విజయ్ రామరాజు

డిగ్రీ కళాశాల భవనాలు నాణ్యతగా చేపట్టాలి

వేంపల్లె : ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాలను నాణ్యతగా చేపట్టాలని కలెక్టర్ విజయ్ రామరాజు పేర్కొన్నారు. గండి రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కేటాయించిన 1392 సర్వే నెంబరులోని 5ఎకరాల స్థలంపై తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డితో కలెక్టర్ చర్చించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్లు సహకరించాలని కోరారు. ఇంజనీరింగ్ అధికారులు ప్రతి రోజు పనులను పర్యవేక్షించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ వెంకటేశ్వర్లు, ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి, జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి, సర్వేయర్ శివారెడ్డి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

దొరస్వామి నాయుడు విగ్రహాన్ని పునర్నిర్మించాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పాత జూనియర్ కళాశాలలో పాలెం దొరస్వామి నాయుడు విగ్రహాన్ని పునర్నిర్మించాలని బలిజ సంఘం అధ్యక్షులు గూడూరు గురుప్రసాద్, దొరస్వామి నాయుడు ముని మనవడు బలరాం నాయుడు, శివశంకర్ నాయుడు కోరారు. ఆ మేరకు మంగళవారం వారు ఎంపీ వైఎస్ అవి నాష్‌రెడ్డి, పాడా ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి, వైఎస్ భాస్కర్‌రెడ్డి, వైఎస్ మనోహర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ పాత జూనియర్ కళాశాల స్థల ప్రదాత దొరస్వామి నాయుడు విగ్రహం ఇటీవల నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి చేసే క్రమంలో ఆయన విగ్రహాన్ని తొలగించారని తెలిపారు. ఆ సందర్భంగా విగ్రహాన్ని మళ్లీ ఏర్పాటు చేస్తామని చెప్పారన్నారు. ఆ మేరకు త్వరలోనే విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నారని తెలిపారు. దీనిపై విమర్శలు చేయవద్దని వారన్నారు. కార్యక్రమంలో బలిజ సంఘ ఉపాధ్యక్షులు కొంగనపల్లి రవిశంకర్, తోటం శెట్టి హరికృష్ణ, నక్క విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న నాయకులు

నీటి కనెక్షన్లను క్రమబద్ధీకరించాలి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

మున్సిపాలిటీ పరిధిలో రోడ్ల మరమ్మతులపై ప్రత్యేకదృష్టి పెట్టాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన అమేనిటీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ నీటి కనెక్షన్లు గుర్తించి, వాటిని క్రమబద్ధీకరించాలన్నారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలన్నారు. సమావేశంలో మున్సిపాలిటీ డిఇ గురప్ప, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.



గుంతలతో ఉన్న బస్టాండ్ లోనికి వెళ్లే మార్గం

గుంతల రోడ్డు బాగు చేయరూ..!

ప్రజాశక్తి - మైదుకూరు

మైదుకూరు ఆర్‌టిసి బస్టాండ్ లోనికి వెళ్లే రోడ్డు గుంతలతో ఉంది. దీంతో ప్రయా ణికులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. రాయల సీమ కూడలి అయిన మైదుకూరు బస్టాండ్‌కు నిత్యం ప్రయాణికుల రద్దీ అధికంగా ఉంటుంది. రోజుకు కొన్ని వందల బస్సుల్లో లక్షల మంది ప్రయాణిస్తుంటారు. బస్టాండు లోపలికి వెళ్లే మార్గం గుంతలతో ఉంది. సమస్యను మైదుకూరు డిఎం దృష్టికి తీసుకెళ్లినా స్పందించలేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గుంతలను పూడ్చాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.

చిరుద్యోగులపై నేరారోపణ అమానుషం

ప్రజాశక్తి- కడప

చిరుద్యోగులపై నేరారోపణ చేయడం తగదని సమగ్రశిక్ష ఆర్ట్, క్రాఫ్ట్, పిఇటి ఉద్యోగుల యూనిటీ టీం రాష్ట్ర అధ్యక్షురాలు సైకం శివకుమారిరెడ్డి పేర్కొన్నారు. ప్రొద్దుటూరు మండలం మండల విద్యా వనరుల కేంద్రంలో పది ట్యాబ్‌లు బాక్స్ కనపడక పోవడం, ఆ సంఘటనకు బాధ్యుడిగా సమగ్ర శిక్ష ఉద్యోగిని చేయడంపై ఆమె తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ మంగళవారం కడప సమగ్ర శిక్ష ప్రాజెక్టు ఆఫీసర్ ప్రభాకర్ రెడ్డిని కలిసి సమస్యను విన్నవించారు. ఈ సందర్భంగా శివకు మారిరెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు మండలంలోని హైస్కూల్లో పనిచేస్తున్న పిటిఐ ఆర్ట్ టీచర్ ప్రధానోపాధ్యాయులు ఆదేశాల మేరకు ఎంఆర్‌సి నుంచి ట్యాబ్‌లను తీసుకొచ్చారని, ఆ సమయంలో అవి కన్పించకపోవడంతో పిటిఐపై నిందారోపణ చేయడం తగదని తెలిపారు. చిరుద్యోగిపై వచ్చిన ఆరోపణను వెనక్కు తీసుకోవాలని ఆమె కోరారు.

9 మంది పేకాటరాయుళ్లు అరెస్టు

- రూ.5,050 నగదు స్వాధీనం

ప్రజాశక్తి - ముద్దనూరు

మండలంలోని గంగాదేవి పల్లె గ్రామ సమీపంలో మంగళవారం పేకాట ఆడుతున్న 9 మందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. ఎస్ఐ, ముద్దనూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ ఇన్స్‌పెక్టర్ చెన్నారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సమాచారం రావడంతో పోలీస్ సిబ్బంది, ఎస్ఇబి సిబ్బందితో దాడి చేశామన్నారు. వీరివద్ద నుండి రూ.5,050 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

వ్యాయామ ఉపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి - కొండాపురం

మండలంలోని తాళ్ల ప్రొద్దుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు నవీన్‌కుమార్ (42) మృతిని ఆలస్యంగా గుర్తించారు. నవీన్‌కుమార్ డిసెంబర్ 31 రాత్రి స్నేహితులతో కలిసి సరదాగా కాలక్షేపం చేశాడని స్థానికులు తెలిపారు. మూడు రోజుల నుండి ఆయన కనిపించకపోవడంతో అనుమానించి స్థానికులు తాళ్ళప్రొద్దుటూరు పోలీసులకు సమాచారమిచ్చారు. ఆ మేరకు పోలీసులు పరిశీలించగా ఆయన గదిలోనే మృతి చెందినట్లు ఎస్ఐ రవికుమార్ పేర్కొన్నారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మాట ప్రకారం పింఛను పెంపు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మైదుకూరు

ఎన్నికల ముందు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పింఛను పెంచారని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి తెలిపారు. స్థానిక శ్రీశక్తి భవనంలో మంగళవారం కొత్తగా మంజూరైనా పింఛన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం 2014 నుండి 2019 వరకు నెలకు రూ.1000 వంతున 39 లక్షల మందికి పింఛను ఇచ్చే వారని, అందుకు అవసరమైన మొత్తం రూ.4 వందల కోట్లు మాత్రమేనని పేర్కొన్నారు. ప్రస్తుతం సిఎం జగన్ నెలకు 62 లక్షల మందికి రూ.1,786 కోట్లు చేశారన్నారు. ఈ ఏడాది జనవరి నుంచి రూ.2,750 పింఛను ఇవ్వడం వల్ల నెలకు రూ.2వేల కోట్లు ఖర్చు పెడుతున్నారని వివరించారు. ఒక్క మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోనే జనవరి ఒకటో తేదీ నుండి 123 మందికి కొత్త పింఛన్లు అందజేశారు. మైదుకూరు మున్సిపాలిటీలో అవినీతి గురించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో రూ.82 లక్షలు అవినీతి జరిగిందని ఆరోపించారు. పని చేయకపోయినా చేసినట్లు చూపి చివరకు కట్టని లెట్రిన్ల మీద కూడా బిల్లులు పెట్టుకున్నారని ఆయన విమర్శించారు. అవినీతి సొమ్మును త్వరలోనే కక్కిస్తామన్నారు. అవినీతిపరులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని తెలిపారు. నిజంగా పనిచేసే ఉంటే మీ దగ్గర ఉన్న రికార్డులు, ఎం బుక్కు కానీ తీసుకురండి అని టిడిపి వారికి సవాల్ విసిరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర, మైదుకూరు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అన్నపురెడ్డి శ్రీమన్నారాయణరెడ్డి, వైస్ మున్సిపల్ చైర్మన్ షరీఫ్, మున్సిపల్ కమిషనర్ రాముడు, కౌన్సిలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : రురల్ పరిధిలోని కల్లూరు గ్రామంలో కొత్త పింఛన్లను పంపిణీ కార్యక్రమాన్ని సచివాలయంలో సర్పంచు వల్లూరు శివలక్ష్మీ నాగేంద్రారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచు మాట్లాడుతూ ప్రతి నెల మొదటి రోజే లబ్ధిదారుల గడప ముందుకొచ్చి పింఛను అందిస్తున్నామన్నారు. పింఛను అందుకోవడంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే గ్రామ, వార్డు సచివాలయాన్ని సంప్రదించాలన్నారు. కొత్త పింఛనుదారుడు ఏటూరు యేసు రత్నం మాట్లాడుతూ ఈ ప్రభుత్వాన్ని మనమందరం 30ఏళ్లపాటు నిలబెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచు నరేంద్ర రెడ్డి, సచివాలయ కన్వీనర్ ముమ్మడిరెడ్డి పుల్లారెడ్డి, ఎంపిటిసి రెడ్డమ్మ, సచివాలయ సిబ్బంది, వార్డు మెంబర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఎన్.మల్లేశ్వరి

చాపాడు : గ్రామాల్లో ఐపివి టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఎన్.మల్లేశ్వరి ఆదేశించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా డే సందర్భంగా సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆమె మాట్లాడుతూ ఫ్రాక్షనల్ ఐపివి మూడో డోస్ బుధవారం జిల్లా వ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రతి బిడ్డకు వ్యాధి నిరోధక టీకాలు అందేలా ఎఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పిలు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు ఆశా కార్యకర్తలు సహ కరించాలని కోరారు. ఆర్‌సిహెచ్, ఎఫ్‌పిఎస్ కార్యక్రమాల ద్వారా వైద్య సేవలు అందజేయాలన్నారు. డిఎంహెచ్ఒ ఆధ్వర్యంలో జూమ్ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ రాజేష్‌కుమార్, డాక్టర్ శ్రీ వాణి, సిహెచ్ఒలు మునిరెడ్డి, రాముడు, సూపర్‌వైజర్ సరస్వతి, ఎఫ్‌పిఎస్ పర్యవేక్షకులు భాస్కర్, రమేష్, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అధిక రుసుం వసూలు చేస్తే చర్యలు : 'రాచమల్లు'

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

పార్కులో అధిక రుసుం వసూలు చేస్తే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఏకో నేషనల్ పార్కు దగ్గర మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. దివంగత నేత వైఎస్ఆర్ పొద్దుటూరు పట్టణ ప్రజల ఆరోగ్యం కోసం ఇచ్చిన వరం ఏకో నేషనల్ పార్క్ అన్నారు. ఈ పార్కు అనతి కాలంలో ప్రాచుర్యం పొంది ఎక్కువ విస్తీర్ణంతో, ఆహ్లాదకరం, ఆనందానికి నిలయంగా ఉందన్నారు. ఫారెస్ట్ రేంజర్‌గా ముద్దనూరులో పనిచేస్తున్న దినేష్‌కుమార్ రెడ్డి ఇన్‌ఛార్జిగా వచ్చారన్నారు. ఆయన వచ్చిన తర్వాత పార్కుకు వచ్చే ప్రజలను పట్ల నియంతలా వ్యవహరిస్తున్నారన్నారని ఆరోపించారు. ఎక్కడైనా ప్రభుత్వ అధికారులు నిబంధనలకు లోబడి పని చేయాలని తెలిపారు. పార్కుకు వచ్చే వాకర్స్, ప్రజలు తనను కలిశారన్నారు. వారు ప్రతి నెలా రూ.150 చెల్లిస్తున్నామని చెప్పారన్నారు. ఏకో పార్కు ప్రొద్దుటూరు ప్రజలదని, దీనిపై పూర్తి హక్కులు వారికే ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఎంపిపి శేఖర్ యాదవ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

మహిళలకు సావిత్రిబాయి పూలే ఆదర్శనీయం



సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డివైఎఫ్ఐ, కళాశాల యాజమాన్యం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

నాటి సమాజంలో అసమానతల నిర్మూలనకు, మహిళ హక్కుల కోసం విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే ఆదర్శనీయమని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు. సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక గౌతమి మహిళా ఇంజనీరింగ్ కాలేజిలో సమావేశం నిర్వహించి, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ నాగూర్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు డేవిడ్ రాజ్, విద్యార్థినులు పాల్గొన్నారు.

వేంపల్లె : ఆడపిల్లలు చదువు కోసం నిరంతరం పోరాటం చేసిన ధీరవనిత సావిత్రిబాయి పూలేనని తాళ్లపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దస్తగిరి పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మంగళవారం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చెరుకూరు శ్రీనివాసులు ఉపాధ్యాయులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, భవాని, అబ్దుల్, నాగ మునిలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు. బాలికా విద్య కోసం సావిత్రి బాయి పూలే ఎనలేని కృషి చేశారని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యోగాంజనేయులు తెలిపారు. ఆమె జయంతిని వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వక్తృత్వ పోటీల్లో ప్రతిభ చూపిన వెంకట దివ్య, ఆసియా, దీపా విద్యార్థులకు బహుమతులను వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర, ఉమెన్ ఎంపవర్మెంట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ నాగలక్ష్మిదేవి అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో- ఆర్డినేటర్ డాక్టర్ ఓబుల్‌రెడ్డి, లైబ్రేరియన్ మాధవరావు, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాసులు, సుధాకర్, పీడీ తేజేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : పులివెందుల మున్సిపాలిటీలో చైర్మన్ వల్లెపు వరప్రసాద్, వైస్ చైర్మన్ హఫీజ్, ఇతర నాయకులు మంగళవారం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీకి విముక్తి కలుగుతుందని గట్టిగా నమ్మి తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి 1848 జనవరి1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఆమె చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఖాదర్‌బాషా, కో-ఆప్షన్ చంద్రమౌళి, నాయకులు చంద్రమౌళి, ప్రశాంత్, సంపత్ పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్ : నేటి మహిళలకు సావిత్రిబాయి పూలే ఆదర్శనీయులని జన విజ్ఞాన వేదిక పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రాఘవేంద్ర, మహేష్ నాయుడు పిలుపునిచ్చారు. స్థానిక గీతాంజలి హైస్కూల్, గర్ల్స్ జూనియర్ కళాశాల, వివేకనంద జూనియర్ కళాశాలలో జె వి వి, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో డేవిడ్ రాజు, వినయ్ అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : బాలికలు ప్రతిభతో క్రీడల్లో రాణించి, దేశానికి ప్రాతినిధ్యం వహించాలని జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ చైర్మన్ ఒంటేరు శ్రీనివాసులరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక శ్రీరాములపేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇటీవల యోగివేమన విశ్వవిద్యాలయంలో జరిగిన అంతర్ కళాశాలల మహిళా ఖోఖో పోటీల్లో బంగారు పతకాలు సాధించిన వేదవ్యాస డిగ్రీ కళాశాల విద్యార్థులను ఒంటేరుతోపాటు పశుసంవర్ధక కళాశాల సహాయ వ్యాయామ విద్య ఆచార్యులు హరిప్రియ, జాతీయ టెన్నిస్ క్రీడాకారులు, ప్రముఖ వైద్యులు వరుణ్ కుమార్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ నాగేశ్వరరావు, అధ్యాపకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

48 గంటల్లోనే బంగారు ఆభరణాలు అప్పగింత

ప్రజాశక్తి - జమ్మలమడుగు

బంగారు ఆభరణాలు పోగొట్టుకున్న మోరగుడికి చెందిన చంద్రశేఖర్ గత ఏడాది అనగా 2022 డిశంబర్ 31న రూ.5 లక్షల విలువైన ఆభరణాలు పొగ్గొట్టుకున్నారు. ఆ మేరకు జమ్మలమడుగు పోలీసులను సంప్రదించగా వారు కేసు నమోదు చేశారు. సిఐ సదాశివయ్య, ఎస్ఐ సుబ్బారావు 48 గంటల్లో బాధితులకు పోగొట్టుకున్న నగలను అందజేసి మన్ననలందుకున్నారు. ప్రజలు పోలీసులను అభినందించారు. ప్రత్యేకంగా ఎస్‌పి కెకెఎన్ అన్బురాజన్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. గత నెల 31న శనివారం మోరగుడి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ కుటుంబంతో కలిసి నూతన సంవత్సర సందర్భంగా షాపింగ్ చేసేందుకు జమ్మలమడుగు పట్టణానికి వచ్చారు. ఈ క్రమంలో తమ రూ. 5లక్షల విలువైన బంగారు ఆభరణాలున్న బ్యాగ్‌ను పోగొట్టుకున్నారు. పట్టణంలో ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో జమ్మలమడుగు అర్బన్ సిఐ యు.సదాశివయ్యను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. తక్షణం స్పందించిన సి.ఐ, ఎస్ఐ సుబ్బారావు, కానిస్టేబుళ్లు మధుసూదన్‌రెడ్డి, ఈశ్వరయ్యతో రంగంలోకి దిగి పట్టణంలో అణువణువునా గాలించారు. సిసి కెమెరాలను పరిశీలించారు. జ్యూవెలరీ అసోసియేషన్ వారిని అప్రమత్తం చేశారు. వారి సహకారంతో బంగారు ఆభరణాలున్న బ్యాగ్‌ను వెదికి బాధితుడు చంద్రశేఖర్‌కు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు చంద్రశేఖర్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.



బంగారు ఆభరణాలను బాధితులకు అందజేస్తున్న సిఐ, ఎస్ఐ, సిబ్బంది

వచ్చే ఎన్నికల్లో విజయం టిడిపిదే

ప్రజాశక్తి - రాయచోటి

వైసిపి అధినేత వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన రోజు నుంచే రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని, రాబోయే ఎన్నికల్లో విజయం టిడిపిదేనని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో నాయకులు, కార్యకర్తలతో కలసి మన రాష్ట్రానికి ఇదేమిఖర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ ఇచ్చినందుకు జగన్ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారన్నారు. మూడున్నర ఏళ్లుగా ఏం ఘనకార్యం చేశారని గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రజల ముందుకు వెళ్తున్నారని ప్రశ్నించారు. గడపగడపకు కార్యక్రమంలో నాయకులను ప్రజలు వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. తాము ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు వెళుతుంటే 2019 ఎన్నికల్లో తెలియక జగన్ పార్టీకి ఓట్లు వేశామని, ఇప్పుడు ఇదేంఖర్మ అని బాధపడుతున్నామని ప్రజలు అంటున్నారని తెలిపారు.

సమస్యలు తెలుసుకునేందుకే పర్యటన

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ప్రతి ఇంటికి జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేవా అని తెలుసుకోవడానికి, సమస్యలను గుర్తించేందుకు గడపగడపకు కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని గూడెం చెర్వు గ్రామం, రాజీవ్‌నగర్ కాలనీలో మంగళవారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు ఏవైనా రాకుంటే తమ దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచు మజ్జారి నాగేశ్వరి, నాయకులు వెంకటరమణ, నాగేశ్వర్‌రెడ్డి, ఎంపిటిసి లక్ష్మీదేవి, సంజీవ రాయుడు, పాలశంకర్, మూలే పరమేస్వరరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

బ్రహ్మంగారిమఠం : ప్రజల వద్దకే నేరుగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన మల్లెపల్లె పంచాయతీలో చెంచయ్యగారిపల్లి, శ్రీ రామనగర్ గ్రామాల్లో పర్యటించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి ముత్యాల రామగోవిందరెడ్డి, ఎంపిపి వీరనారాయణరెడ్డి, ఎంపిడిఒ వెంగమునిరెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

నీటి సమస్యలు తలెత్తకుండా కొన్ని ప్రాంతాల్లో జరుగుతున్న పైప్‌లైన్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని పురపాలక ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, చైర్మన్ వల్లపు వరప్రసాద్ సూచించారు. మంగళ వారం వారు అధికారులతో కలిసి నగరిగుట్ట, బేతెల్ చర్చి, బాకరాపురం తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ముఖ్యంగా బాకరాపురం ప్రాంతంలో పైప్‌లైన్ మరమ్మత్తు కారణంగా మూడు రోజులుగా నీటి సరఫరా లేదని తెలియడంతో వెంటనే పైప్‌లైన్ మరమ్మత్తు పనులను చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ నరసింహారెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళీధర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి

మరిన్ని విజయాలతో ముందుకెళ్లాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

గత నెల డిసెంబర్ 29న అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్-19 సాఫ్ట్‌బాల్ పోటీల్లో కడప టీంలో పులివెందుల శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి ముబారక్ పాల్గొని గోల్డ్ మెడల్ సాధించాడు. ఆ మేరకు కళాశాల ప్రిన్సిపల్ నారాయణరెడ్డి మంగళవారం ఆ విద్యార్థిని అభినందించారు. మరిన్ని విజయాలతో క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు.



విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ నారాయణరెడ్డి

పింఛన్ల తొలగింపులో వాస్తవాలు ప్రకటించాలి

ప్రజాశక్తి - చాపాడు

పింఛన్ల తొలగింపుపై ప్రభుత్వం వాస్తవాలు ప్రకటించాలని జిల్లా టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి పి.మునిశేఖర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అవాస్తవాలు పదేపదే ప్రచారం చేసి ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేయడం ప్రభుత్వానికి మంచి పద్ధతికాదన్నారు. రాష్ట్రం విడిపోయిన నాటికి ఎపిలో 35 లక్షల పింఛన్లు ఉండేవన్నారు. అప్పట్లో వృద్ధులు, వితంతువులకు రూ.200, విభిన్న ప్రతిభావంతులకు రూ.500 ఇచ్చేవారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం టిడిపి హయాంలో వృద్ధులకు రూ.1000, విభిన్న ప్రతిభావంతులకు రూ.1500 పెంచారని తెలిపారు. వైసిపి అధికారంలోకి వస్తే రూ.3000 పింఛను ఇస్తామని మాట చెప్పి ప్రజలతో ఓట్లు వేయించుకున్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లకు రూ.750 పెంచి దానిని గొప్పగా ప్రచారం చేసుకోవడం సరికాదన్నారు. అసత్య ప్రచారాలు మానుకొని పింఛను రూ.3000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

గ్రామాలలో ఆశా కార్యకర్తలే కీలకం

కాశినాయన : గ్రామాల్లో ప్రజలను చైతన్య పరిచేందుకు ఆశా కార్యకర్తలే కీలకమని మండల వైద్యాధికారి ప్రశాంతి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన నరసాపురంలోని ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో గర్భిణులకు అవసరమైన సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడూ అందించాలని పేర్కొన్నారు. వారి ఫోన్ నంబర్‌లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సకాలంలో టీకాలు వేయాలని చెప్పారు. వ్యాధి నిరోధక టీకాలు ప్రతి పుట్టిన బిడ్డ నుండి వేయించాలని చెప్పారు. కార్యక్ర మంలో ఆరోగ్య మండల విస్తరణ అధికారులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు

కడప : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రతి గడపకూ అందిస్తున్నామని ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్‌బాషా పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని 10వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ మల్లికార్జున ఆధ్వర్యంలో చిన్నచౌక్ సచివాలయం- 1 పరిధిలోని భాగ్యనగర్ కాలనీ, చిన్న చౌక్‌లలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా అవ్వాతాతలకు పింఛన్లు అందజేశారు.

అంబులెన్స్ సేవలను విస్తృతపర్చాలి

ప్రజాశక్తి - రాయచోటి

అత్యవసర, ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్నవారికి 24 గంటలు ఉచిత అంబులెన్స్ సేవలందించాలని, ఫోన్ చేసిన వెంటనే పది నిమిషాల్లోగా వాహనం చేరుకోవాలని సంబంధిత వైద్యాధికారులను కలెక్టర్ గిరీష పిఎస్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి 108, 104 అంబులెన్స్ సేవలు, వాహనాల పని తీరు తదితర అంశాలపై సంబంధిత వైద్య అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా 108 అంబులెన్స్‌ల పనితీరు, జిల్లాలో ఉన్న మొత్తం వాహనాలు ఎన్ని, వినియోగంలో ఎన్ని ఉన్నాయి, ఫోన్ చేస్తే గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎన్ని నిమిషాల్లో చేరుకోవాలి, 104, 102 వాహనాల పనితీరు, ప్రస్తుతం అందిస్తున్న వైద్య సేవలు తదితరాలపై వైద్య అధికారులతో కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందుకు జిల్లాలో 108 అంబులెన్స్ వాహనాలు 32 ఉన్నాయని, అలాగే 104 వాహనాలు 30, 102 తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ 14 ఉన్నాయని అధికారులు కలెక్టరుకు వివరించారు. 108 వాహనాలలో 6 వాహనాలు మరమ్మతులు వల్ల ఆఫ్ రోడ్ లో ఉన్నాయని వివరించారు. జిల్లాలోని అన్ని వాహనాల సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆఫ్ రోడ్డు లో ఉన్న ఆరు 108 అంబులెన్స్ వాహనాలను కూడా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. 24 గంటలు ఉచిత అంబులెన్స్ సేవలు అందించాలని పేర్కొన్నారు. 108 అంబులెన్స్, 104, 102 తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ నిర్వహణ, వైద్య సేవలు మరింత మెరుగుపరచాలన్నారు. నిర్ణీత సమయంలోగా చేరుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. 108 సేవలపై రోజూ పర్యవేక్షణ చేసి మెరుగ్గా మంచి సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఒను కలెక్టర్ ఆదేశించారు. 108 అంబులెన్స్‌లను పిహెచ్‌సిలో ఉన్న డాక్టర్లు మానిటరింగ్ చేసేలా పర్యవేక్షణ చేయాలన్నారు. అంబులెన్స్‌ల రోజువారీ టూర్ నివేదిక తనకు పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. సమీక్షలో డిఎంహెచ్ఒ డాక్టర్ కొండయ్య, డిసిహెచ్ ఎస్ డాక్టర్ చంద్రశేఖర్, కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.